RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 19 మే 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:295

## భద్రతా దళాల సమన్వయంతో నక్సలిజంపై విజయం సాధించాం: అమిత్ షా

*దేశాన్ని పట్టి పీడిస్తున్న నక్సల్స్ తీవ్రవాదానికి ముగింపు పలకడమే తమ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. తెలంగాణను నక్సల్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన తెలంగాణ పోలీస్ అధికారులను ప్రత్యేకంగా అమిత్ షా అభినందించారు.*






మే 18 : దేశాన్ని పట్టి పీడిస్తున్న నక్సల్స్ తీవ్రవాదానికి ముగింపు పలకడమే తమ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఈరోజు (సోమవారం) అమిత్ షా సన్మానించారు. తెలంగాణను నక్సల్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన తెలంగాణ పోలీస్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ని సన్మానించారు. రాష్ట్ర భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ శివధర్ రెడ్డిని సత్కారించారు. డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్, గ్రేహౌండ్స్) అనిల్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. మల్కాజ్‌గిరి కమిషనర్, మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతి, ఆమె బృందాన్ని అమిత్ షా సన్మానించారు.

బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించగలిగాం..

దేశంలో నక్సలిజాన్ని 31 మార్చి 2026 నాటికి పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా స్పష్టం చేశారు. స్పష్టమైన ప్రణాళిక, వ్యూహంతో ముందుకు సాగడంతో బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించగలిగామని వ్యాఖ్యానించారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాద వ్యతిరేక పోరాటంలో ఇది చరిత్రాత్మక మైలురాయని అభివర్ణించారు. 1970వ దశకం నుంచి మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం ప్రభావాన్ని ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు.

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు దెబ్బతినడం జరిగిందని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలనలో దేశవ్యాప్తంగా భద్రతా దళాల జవాన్లు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. భద్రతా దళాల సమన్వయం, పట్టుదల వల్లే అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగామని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థ బలోపేతం

### ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

### హైదరాబాద్‌లో భారీ విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్: ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (చీణహీూ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు



రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గోల్డెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు

వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి--కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు.

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు.

కనువిందు చేసిన రెస్క్యూ ఆపరేషన్లు

మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు.

రాష్ట్రంలో జరుగుతున్న ఈ ప్రదర్శనలు కేవలం ముందస్తు సన్నద్ధతలో భాగంగా నిర్వహిస్తున్న మాక్ డ్రిల్‌లేనని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన, నిజమైన సమాచారమే చేరాలని, పుకార్లను నమ్మవద్దని ఆయన కోరారు.

ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్, ఫైర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

## నార్వేతో గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్.. ఉగ్రవాదంపై పోరుకు మద్దతిచ్చినందుకు ప్రధాని కృతజ్ఞతలు..




భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు

భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## భావితరాలకు భద్రపరచిన అమూల్య వారసత్వ సంపద మ్యూజియం

వార్తా 2 లో

## ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా తీసుకెళ్లాలి

## ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

వార్తా 2 లో



ప్రజాబలం

19 మే 2026 మంగళవారం

# ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం!

దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రేడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్‌డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం. 1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లను ఏకకాలంలో పాలించాయి. లోక్‌సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంపై లోక్‌సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్‌ను పాలించాయి.ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది.కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపోయింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టి ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు, 8 గంటల పని, తదితర సౌకర్యాలు. ఆదివాసీ గిరిజనులకు,పేదలకు కొన్నయినా భూములు దక్కాయంటే కమ్యూనిస్టులు, నక్సలైట్లు, మావోయిస్టులు, వేలాది మంది ప్రాణ త్యాగాలతో సాధించి పెట్టినవే. ఇంతటి మహత్తర ఉద్యమాల చరిత్ర వేల వేల పేజీలు వేలాది పుస్తకాలుగా డాక్యుమెంట్లుగా రికార్డయి వున్నాయి.నిజానికి కాంగ్రెస్ పార్టీ గురించి చాలా మంది చర్చిస్తారు. కానీ, కాంగ్రెస్ కంటే కూడా ముందుగానే గ్రామాల్లో పరిఢవిల్లిన పార్టీ సీపీఐ అంటే ఆశ్చర్యం వేస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా.. నాలుగు రోడ్ల కూడలిలో ఎర్ర జెండా ఎగరేసే దిమ్మెలు దర్శనమిస్తాయి.కనీసంలో కనీసం పది మంది అయినా.. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కనిపిస్తారు. అలా ఒకప్పుడు ప్రాభవాన్ని సంతరించుకున్న పార్టీ, పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర తదితర రాష్ట్రాల్లో అధికారంలోకి కూడా వచ్చింది. నైజాం రాజరికం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో భూస్వామ్య శృంఖలాలు తెంచడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైనది.ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంధాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది.చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది."దున్నే వానికే భూమి"కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం.సైద్దాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది. సీపీఐ నుంచి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) సీపీఎం పార్టీ అవతరించింది. సీపీఐకి చంద్ర రాజేశ్వరరావు, నల్లమల్ల గిరి ప్రసాద్, సీపీఎంనకు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య లాంటి దిగ్గజాలు నేతృత్వం వహించారు. కమ్యూనిస్టు పంథా విషయంలో తిరిగి సీపీఎం పార్టీలో తలెత్తిన విబేధాల మూలంగా 1967లో మరో చీలికకు దారితీసి 'నక్సల్ బరీ 'గ్రామంలో తలెత్తిన తిరుగుబాటుతో (భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు, లెనినిస్ట్ పార్టీ ,సీపీఐ(ఎంఎల్)గా ఉనికిలోకి వచ్చింది.బెంగాల్ నక్సల్బరీ రైతాంగ ఉద్యమం విభేదాలలోనే చారుమజుందార్, కానూసన్యాల్, వినోద్ మిశ్రా లాంటి నేతలు నక్సలైట్ ఉద్యమానికి బాటలు వేశారు. ఆంధ్రప్రదేశ్ లో దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి,పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య లాంటి నేతలు పనిచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో నిజానికి1948 నుండే చీలికలు మొదలయ్యాయి. 1948లో శిబ్దాశ్ ఘోష్ విడిపోయి వేరే పార్టీని ఉద్యమాలను నిర్మించారు. అది నేటికీ బలమైన ట్రేడ్ యూనియన్ గా జాతీయ స్థాయిలో కొనసాగుతుంది. నేటికి కూడా కమ్యూనిస్టులు అనేక చీలికలు పేలికలు కావడంతో వారి ఉద్యమాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే సీపీఐ ఎంఎల్ లో అనేక చీలికలు కనిపిస్తాయి. జనశక్తి, ప్రజాపంథా, ప్రతిఘటన, ప్రజాప్రతిఘటన, లిబరేషన్, న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీ యూసీసీఆర్ఐ ఎంఎల్ ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో చీలికలుగా కమ్యూనిస్టు పార్టీ ముక్కలుచెక్కలైంది.నేడు వివిధ పార్టీలుగా , గ్రూపులుగా ఉన్నప్పటికీ వారంత కమ్యూనిస్టు వారసులే అని పేర్కొనవచ్చు. రష్యా, చైనా తదితర తమ్యూనిస్టు దేశాలు కూడా మార్కెట్ ఎకానమిలో భాగమై ముందుకు సాగుతున్నారు. అంబేద్కర్, నెహ్రూ, లోహియా , కమ్యూనిస్టులు ఎంతో ఆశలు పెట్టుకున్న నేషనలైజేషన్ స్థానంలో యూ టర్న్ తీసుకొని ప్రపంచీకరణ పేరిట ప్రయివేటీకరణ ముందుకు సాగుతున్న దశ.

# భావితరాలకు భద్రపరచిన అమూల్య వారసత్వ సంపద మ్యూజియం

**అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి**

**పర్యాటక గైడ్‌లకు ప్రత్యేక శిక్షణ.. నియామకాలు**

**రూ. 5 కోట్లు కేటాయిస్తామన్న మంత్రి**





హైదరాబాద్, మే 18: మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావు. అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్ లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కల్ప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు.

ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు.

రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్ (+బఊఎవ) లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ. 5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు.

పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఆర్కియాలజీ, మ్యూజియాలజీ రంగాల్లో నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారసత్వ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యువత మ్యూజియాలను సందర్శించి చరిత్రపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వరల్డ్ మన్యూమెంట్ ఫండ్ బోర్డు మెంబర్ షాలిని భూపాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, కేంద్ర పురావస్తు శాఖ సూపరిన్టెండెంట్ నిఖిల్ దాస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేద కుమార్, ఇంటాచ్ (×చీూాజఎ) కన్వీనర్ అనురాధ రెడ్డి, చరిత్రకారులు డా. ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా తీసుకెళ్లాలి

## ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:** జిల్లా స్థాయి సమీక్షా సమావేశం లో భాగంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో వచ్చిన వివిధ సమస్యల పై నిర్మాణాత్మక ఆలోచన చేసి వాటి పరిష్కారానికి జిల్లా అధికారులందరూ కృషి చేయాలిజిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, ఖుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద, మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు, జోనల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్ పర్సన్స్, జిల్లా మార్కెటింగ్ కమిటి చైర్మన్ నర్సింహులుయాదవ్, ఆర్టిఐ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈరోజు మన ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు స్పష్టంగా ప్రజల వద్దకు ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి దానికి తగిన విధంగా కార్యక్రమాలను రూపొందించుకుని అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి లో పరిష్కారం కాని సమస్యలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ కార్డులు అందించాలని, జనసాంద్రతను బట్టి చౌక ధరల దుకాణాలను పెంచడానికి ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎండాకాలం సందర్భంలో మంచినీటికి సంబంధించిన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో పీహెచ్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని, గర్భిణీలు మరియు పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడకూడదని సూచించారు. గృహ హింసకు గురవుతున్న మహిళలకు అండగా ఉండేందుకు సఖి కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. నేషనల్ హైవే అధికారులు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన జరిగేలా చెర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు మునిసిపల్ అధికారుల సమన్వయంతో ట్రాన్స్ ఫార్మర్లు మరియు వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ, ఇతర మరమ్మతులు చేపట్టాలన్నారు. హాస్టల్స్ లలో ప్రభుత్వం ప్రతిపాదించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని అన్నారు డబల్ బెడ్ రూమ్ కి సంబంధించి స్థానిక ప్రజలకు ప్రాధాన్యం ఇవ్వాలని శాసన సభ్యులు సూచించారు. జవహర్ నగర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభానికి పరిపాలనా అనుమతులు లభించాయన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ మొట్టమొదటిసారిగా మన జిల్లాలోని ఆరుట్లలో ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు . 2దీఎఖ ఇళ్ల మరమ్మతులు, పాత డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో సీలింగ్ లీకేజీ సమస్యలు ఉన్నాయని, వర్షాకాలం దృష్ట్యా వాటిని వెంటనే బాగు చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీల సమస్యలను చైర్మన్ లు మంత్రి దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# వరి ధాన్యం,మొక్కజొన్న సేకరణలో ఇబ్బందులు కలగకుండా చూడాలి:

## మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం



కరీంనగర్ ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ ,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,వివిధ విభాగాల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్,లారీ అసోసియేషన్ ప్రతినిధులు. పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.రైస్ మిల్లర్ అసోసియేషన్,లారీ అసోసియేషన్ ప్రతినిధులు దాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తయ్యేలా సహకరించాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగడానికి మొత్తం వ్యవస్థ పని చేస్తుంది. అధికారులు ధాన్యం కొనుగోలు లో నిమగ్నం అయి ఉన్నారు.కరీంనగర్ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నులు అంచనా వేశాం 314 ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ ధాన్యం వచ్చింది.జిల్లాకి నిర్దేశించిన లక్ష్యంగా ధాన్యం సేకరణ 100 శాతం పూర్తి చేయాలి.ఇప్పటి వరకు 1.58 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తి చేశాంమిగిలిన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.ఇప్పటి వరకు జిల్లాలో సేకరించిన ధాన్యంలో 63 శాతం 237.39 కోట్లు బ్యాంకుల ద్వారా పేమెంట్ జరిగింది.జిల్లా అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుంది మిల్లులు , లారీలు యజమానులు సహకరించాలిధాన్యం అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి.కొనుగోలు కేంద్రాల్లో,మిల్లుల వద్ద హామలీల కొరత లేకుండా చూసుకోవాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుకు ధాన్యం తెచ్చి రోజుల తరబడి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు వచ్చాయి.ధాన్యం కొనుగోలు లో హామలీల కొరత లేకుండా చూసుకోవాలి.ధాన్యం సేకరణలో రవాణా ఇబ్బందులు లేకుండా పోలీస్ , రవాణా శాఖ అధికారులు,లారీ అసోసియేషన్ సమన్వయం చేసుకొని పని చేయాలి.ధాన్యం సేకరణ లో గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈవో,మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎమ్మార్వో,డివిజన్ స్థాయిలో ఆర్డీవో,జిల్లా స్థాయిలో సివిల్ సప్లయ్, డిసివో, మెప్మా, డిఆర్డిఏ,సహకార సంఘాల , రెవెన్యూ,పోలీస్, రవాణా శాఖ సమన్వయం చేసుకొని పని చేయాలి.

# గాంధీ భవన్‌లో ఘనంగా టి పి సి సి ఉపాధ్యక్షులు సంఘిశెట్టి జగదీశ్వర్ రావు జన్మదిన వేడుకలు



హైదరాబాద్ మే 18 :గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సంఘిశెట్టి జగదీశ్వర్ రావు గారి జన్మదిన వేడుకలు టి పి సి సి ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, టి పి సి సి సోషల్ మీడియా సిబ్బంది, గాంధీ భవన్ సిబ్బంది అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజల సమస్యలపై గళ మెత్తుతున్న జగదీశ్వర్ రావు గారు కాంగ్రెస్ పార్టీకి బలమైన స్వరం అని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టి పి సి సి ఉపాధ్యక్షులు కుమార్ రావు గారు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ గారు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సప్పిడి భాస్కర్, మరియు సప్పిడి అఖిల్



# ప్రతి వ్యక్తి ఇష్టంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలడు చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి'



హన్మకొండ మే 18;ప్రతి వ్యక్తి ఇష్టంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలడనిఅసాధ్యం అనిపించిన పని పైన దృష్టిని కేంద్రీకరిస్తే, ఆ పని సుసాధ్యం అవుతుందని చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి' అన్నారు.శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార్-2026 వేసవి శిక్షణ శిభిరానికి

మూడవ రోజు విశిష్ఠ అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

జీవితంలో ఏదైనా సాధించాలి అంటే, ముందుగా చేసే పనిని ఇష్టంతో ప్రారంభించాలని, ఏ పనినైతే ఇష్టపడతామో, ఆ పని కష్టంగా అనిపించదని తెలిపారు. అసాధ్యం అనిపించిన పని పైన దృష్టిని కేంద్రీకరిస్తే, ఆ పని సుసాధ్యం అవుతుందని, జీవితంలో గెలుపు, ఓటములను సమ దృష్టితోస్వీకరించాలన్నారు.



అనంతరం సేవా సమితి అధ్యక్షులు కటంగూరిసత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూచాలా చిన్న వయసులో 'అర్జున్ ఎరిగైసీ' మరెందరో విద్యార్థులకు ఆదర్శమని, భవిష్యత్తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.మన చారిత్రక ఓరుగల్లు గడ్డ యువ కెరటం, పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో చెస్ గ్రాండ్ మాస్టర్ అవార్డు గ్రహీత 'అర్జున్ ఎరిగైసి' తన సందేశంలో ప్రతి వ్యక్తి ఇష్టంతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలడని అన్నారు.



ఈ సంవత్సరం నుండి ఏదైనా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను, వివేక్ పురస్కారాన్ని అందచేస్తున్నట్లు, మరియు ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రభు చైతన్య సంయుక్తంగా ప్రకటించారు. ఇటీవల చదరంగంలో భారత కీర్తి-ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల వ్యాప్తి చేసిన, చదరంగం గ్రాండ్ మాస్టర్ 'అర్జున్ ఎరిగైసీ'కు ఈ ఏడాది-2026 "వివేక్ పురస్కార్-2026" మెమెంటోను, మెడల్ ను బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. చాలా చిన్న వయసులో 'అర్జున్ ఎరిగైసీ' మరెందరో విద్యార్థులకు ఆదర్శమని, భవిష్యత్తరాలకు స్ఫూర్తిదాయకమని అందుకే ఈ శిభిరంలో పాల్గొన్నబాల-బాలికలకు స్ఫూర్తిని కల్గించే లక్ష్యంతో మా ఆహ్వానాన్ని స్వీకరించి, చెస్ గ్రాండ్ మాస్టర్ 'అర్జున్ ఎరిగైసీ' ఈ శిభిరాన్ని సందర్శించడం హనుమకొండ వాసులుగా గర్వ పడుతున్నామని సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి క్రియాశీలక సభ్యులు చిదర అంజనీ దేవి, పడిదల అనిత, లక్ష్మీ రావు, కె.సరోజనమ్మ, లక్ష్మిదేవి, వీణ, చిర్ర సరోజన, కె. సూర్య, కె.వి.రావు, పేట శ్రీనివాస్, అనిల్, అరుణ్, రఘు, భాస్కర్, నరేష్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరందాసు యాదగిరిని ఘనంగా సన్మానించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం




హైద్రాబాద్ మే 18 : తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్లానింగ్ విభాగంలో సహాయక కార్యదర్శి (అసిస్టెంట్ సెక్రటరీ)గా సేవలందించి ఇటీవలే పదవీ విరమణ పొందిన ట్రాఖూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి ని ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ముందు వరంగల్ లో ఏర్పాటైన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనీ వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన తర్వాత బలోపేతం చేయడానికి అన్ని రకాలుగా బలోపేతం అన్ని రకాల క్రోడీకరించుకుని ఇద్దరు కలిసి మరీ మా రాష్ట్ర సంఘము వివిధ జిల్లా సంఘాలతోని కల్పిన తర్వాతనే ఈరోజు ఒక పరిపూర్ణత సంఘం గా ఏర్పాటైనది యాదగిరి గారు సచివాలయంలో ఎవరు వచ్చినా కూడా ముఖ్యంగా పద్మశాలీలు బిసి కులాల ఉద్యోగ సమస్య విషయంలో కూడా చేదోడు వాదోడు నేనున్నానని ధైర్యం ఇచ్చాడన్నారు.



దానికి ఇయ్యాల రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎంతో ఉద్యోగంలో కూడా ఉద్యోగ పద్మశాలి ఉద్యోగ వర్గంలో కూడా కులవర్గంలో కూడా సరే ఆయన అన్యోన్యత ప్రేమ అనురాగాలు సంపాదించిన వ్యక్తి ఏది ఏమైనా కూడా సంఘానికి పద్మశాలి మేము ఇదే మాదిరిగా మేము ఆయన సేవలను ఉపయోగించుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి నాయకులు సిరందాస్ యాదగిరెందేర్, ఆలే బాలకృష్ణ, ఎంగండ్ల రాహుల్ కుమార్, డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, దేవులపల్లి రాజేశ్వర్, నోముల చంద్రశేఖర్, ఆడేపు గంగాధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, గోక నాగేశ్వరరావు, తిరుమల విజయ లక్ష్మీ, వల్లకొండ వెంకట్ రావు, గుండు సూర్యనారాయణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రపు రాజమౌళి, కొండబత్తుల రాజమౌళి, చింతకింది శ్రీనివాస్, బూర తిరుపతయ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పున్న శ్రీనివాస్, చిలుక మధు , డాక్టర్ రామ శ్రీదేవి, రామ రవి, వీపురి శ్రీనివాస్, మెదక్ జిల్లా అధ్యక్షులు జెట్ల భాస్కర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, మహబూబ్నగర్ జిల్లా కంచె సుభాష్ చంద్ర, కుకుడాల బాలకృష్ణ, జన్ను వెంకటస్వామి, దివాకర్, శ్రీ గుర్రం కృష్ణ మరియు రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత నీరు మరియు మజ్జిగ పంపిణీ



హైదరాబాద్ మే 18 : డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా తాగునీరు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి తాగునీరు మరియు 2500 మందికి మజ్జిగ అందజేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



సమాజ సేవలో భాగంగా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు మరియు విద్యా కార్యక్రమాలు డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ నిరంతరం నిర్వహిస్తుందని సొసైటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాధవి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బుద్ధ వెంకన్న అల్లుడిపై పోలీసులకు పిర్యాదు

విజయవాడ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న అల్లుడు కాంద్రేగుల రవి పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు నమయోదయింది. బాధితులు గడ్డం సుమన్,గడ్డం రేణుక దేవి మాట్ఆడుతూ బుద్ధా వెంకన్న అల్లుడు కాంద్రేగుల రవి వల్ల నాకు నా భర్త, పిల్లలకు ప్రాణ హాని ఉంది. నమ్మకంగా వ్యాపారంలో భాగస్వామి గా ఉండి మోసం చేసి బినామీలతో తన భార్య చెక్స్ తీసుకొని చెక్ బౌన్స్ కేసులు వేసి బెదిరిస్తున్నాడు అని పిర్యాదు లో పేర్కోన్నారు. అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే భార్య నీ పిల్లలను చంపేస్తా అని బెదిరిస్తున్నాడు అని పిర్యాదు చేసారు. కాంద్రేగుల రవి వల్ల కోట్లలలో నష్ట పోయాం. ఇది మా రాజ్యం మేము చెప్పేదే జరుగుతుంది అని బెదిరిస్తున్నారు. మేము ఎదైనా చేస్తాం మా వెనుక మా మామ బుద్ధ వెంకన్న ఉన్నాడు అంటూ బెదిరిస్తున్నాడని అన్నారు.

ఇప్పుడు మేము కంప్లైంట్ ఇచ్చాము అని తెలిస్తే మా మీద దాడి చేస్తారు. మా కుటుంబానికి ఎం జరిగిన పూర్తి బాధ్యత వాళ్లదే. ఎటువంటి ప్రమేయం లేని తన భార్యన్ని కొంతమంది బినామీలతో చెక్ బౌన్స్ కేసులు పెట్టి వేదిస్తునారు అని పిర్యాదు చేసారు.

# ఆరోగ్యం ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు 2కే రన్: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23 వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2 కె రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు,చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆద్వర్యంలో అరైవ్..అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి,డీవైఎస్ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి రాజ్యసభకు అన్నామలై?

విజయవాడ, మే 18, తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై ఇప్పుడు పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే నెలలో ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో ఒకదానిని బీజేపీకి కేటాయించాలని కూటమి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ స్థానంలో ఎవరిని పంపాలనే విషయంపై బీజేపీ హైకమాండ్ సుదీర్ఘంగా చర్చించి, చివరకు అన్నామలై పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం.అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు పంపడం వెనుక బీజేపీ పెద్ద వ్యూహమే పన్నింది. తమిళనాడులో బీజేపీ ఎదలేకపోతోంది. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుని పని చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పుడు అక్కడ సనాతన ధర్మ వివాదం ఉంది. ఈ కోణంలో విజయ్ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ఢీకొట్టాలంటే అన్నామలైకు జాతీయ స్థాయి హోదా ఉండాలని బీజేపీ భావిస్తోంది. ఎంపీగా ఆయనకు దక్కే హోదా, తమిళనాడులో ఆయన గళాన్ని మరింత బలోపేతం చేస్తుందని, తద్వారా హిందూత్వ ముద్రతో బీజేపీని బలోపేతం చేయాలని అనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికైన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ , సానా సతీష్‌ల పదవీ కాలం త్వరలో ముగియనుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న అఖండ మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవంగా కూటమి ఖాతాలో పడటం ఖాయం. ఇందులో రెండు స్థానాలను టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ పంచుకునే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ తన కోటా స్థానాన్ని అన్నామలైకు కేటాయించాలని చంద్రబాబు నాయుడుతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది.తమిళనాడులో అన్నామలై కేంద్ర మంత్రి కాబోతున్నారన్న ప్రచారంజరుగుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసం ఆయనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడంతో ..ఆయనకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్లమెంటుకు పంపడం ద్వారా ఆయన స్థాయిని పెంచాలని బీజేపీ యోచిస్తోంది. గతంలోనే విజయసాయిరెడ్డి రాజీనామా సమయంలోనే అన్నామలై పేరు వినిపించినా, అప్పట్లో ఏపీ నేతకే అవకాశం దక్కింది. కానీ ఈ సారి మాత్రం అన్నామలై రాజ్యసభ ఎంట్రీ ఖాయమని తమిళ పొలిటికల్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.తమిళనాడులో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు కొనసాగుతోంది. అయితే మెజార్టీ ఎమ్మెల్యేలు టీవీకేతో చేరిపోయారు. అన్నామలై రాజ్యసభ ఎంపీగా ఉంటే కూటమిలో ఆయన పాత్ర మరింత కీలకం కానుంది. అటు డీఎంకే, ఇటు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీలను ఎదుర్కోవడానికి అన్నామలై వంటి దూకుడున్న నేత అవసరమని బీజేపీ హైకమాండ్ గట్టిగా నమ్ముతోంది. ఏపీ నుంచి ఆయన పెద్దల సభకు వెళ్తే, అటు ఏపీ అభివృద్ధికి, ఇటు తమిళనాడు రాజకీయ బలోపేతానికి వారధిగా నిలుస్తారని భావిస్తున్నారు.

# ఒకే నెలలో రెండు సార్లు పెంపు

ఒంగోలు మే 18 ప్రతి రోజూ ఉదయాన్నే కప్పు కాఫీ లేదా టీతో రోజును మొదలుపెట్టే సగటు భారతీయుడికి చేదు వార్త. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతుండగా, ఇప్పుడు ఆ సెగ పాల వరకు పాకింది. దేశీయ పాల ఉత్పత్తుల దిగ్గజాలు అమూల్ , మదర్ డైరీ మరోసారి వినియోగదారులపై ధరల భారాన్ని మోపాయి. లీటర్ పాలపై ఏకంగా రూ. 2 మేర పెంచుతున్నట్లు ప్రకటించి సామాన్యుడి బడ్జెట్‌ను అతలాకుతలం చేశాయి. ఈ కొత్త ధరలు మే 14 నుంచి అమల్లోకి రావడం గమనార్హం.

నిజానికి అమూల్ సంస్థ ఈ నెల 1వ తేదీనే పాల ధరలను పెంచింది. ఆ దెబ్బ నుంచి జనం ఇంకా కోలుకోకముందే, కేవలం రెండు వారాల వ్యవధిలోనే మళ్ళీ ధరలు పెంచడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. పశుగ్రాసం ధరలు పెరగడం, ప్యాకేజింగ్ మెటీరియల్ ఖర్చులు భారం కావడం, వీటన్నింటికీ తోడు అంతర్జాతీయంగా నెలకొన్న ఇంధన సంక్షోభం వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని కంపెనీలు చెబుతున్నాయి. మరోవైపు రైతులకు చెల్లించే పాల సేకరణ ధరలను కూడా పెంచామని, ఆ భారాన్ని సర్దుబాటు చేసేందుకే వినియోగదారులపై ఈ వడ్డన తప్పలేదని అమూల్ తెలిపింది.

మారిన ధరల ఇవే

అత్యధికంగా అమ్ముడయ్యే ఫుల్ క్రీమ్, టోన్డ్ పాల ధరలు ఇప్పుడు రూ. 70 మార్కును దాటేశాయి.

అమూల్ కొత్త రేట్లు:

అమూల్ గోల్డ్ (ఫుల్ క్రీమ్): రూ. 68 నుంచి రూ. 70కి చేరింది.

అమూల్ తాజా (టోన్డ్): రూ. 55 నుంచి రూ. 57కి పెరిగింది.

అమూల్ ఆవు పాలు: లీటరు రూ. 60.

అమూల్ గేదె పాలు: లీటరు రూ. 78.

మదర్ డైరీ కొత్త రేట్లు:

ఫుల్ క్రీమ్ పాలు: రూ. 70 నుంచి రూ. 72కి పెరిగింది.

టోన్డ్ పాలు: రూ. 58 నుంచి రూ. 60కి చేరింది.

ఆవు పాలు: లీటరు రూ. 62.

టోకెన్ పాలు: లీటరు రూ. 58.

# వైసీపీ గ్రాఫ్ పెరిగిందా... తగ్గిందా

విజయవాడ, మే 18, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. వచ్చే నెల 12 నాటికి రెండేళ్లు పూర్తికానుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన ఈ రెండు సంవత్సరాల్లో.. ఆ పార్టీకి గ్రాఫ్ పెరిగిందా? తగ్గిందా? అంటే సరైన సమాధానం దొరకని పరిస్థితి. అయితే ఒక్క మాట మాత్రం చెప్పగలం. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు ను ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేక పోతున్నారు.. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తోంది. ముఖ్యంగా పారిశ్రామిక పెట్టుబడులతో పాటు అభివృద్ధి పనులను చేసి ప్రజల దృష్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లకుండా చూస్తోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుణ పాఠాలు నేర్చుకోలేదు. ప్రజలను ఒప్పించే ప్రయత్నం చేయలేదు. వారితో మమేకం కాలేకపోతోంది కూడా.అమరావతి రాజధాని అంశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నీడలా వెంటాడుతూనే ఉంది. ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి తాజాగా ప్రతిపాదన చేసిన మావిగన్ పై ప్రజల్లో ప్రతికూలత తెచ్చింది. ఆయన మాటలను ప్రజలు చాలా తేలిగ్గా తీసుకున్నారు. అదేదో కొత్త ప్రతిపాదన కంటే అమరావతిపై విషం చిమ్మడమే అనేది మెజారిటీ ప్రజల అభిప్రాయం. గతసారి టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడు అమరావతిలో గ్రాఫిక్స్ చేశారు అంటూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు నమ్మారు. ఇప్పుడు కూడా అమరావతిపై పదే పదే ఆ తరహా ప్రచారం చేయడానికి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మొన్నటి ఎన్నికల్లో అమరావతి రాజధాని అనేది ఒక అజెండాగా తీసుకున్నారు ప్రజలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అయినా పదేపదే దాని జోలికి వెళ్లి ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరు కాకపోవడం సైతం ఆ పార్టీకి మైనస్. కేవలం ప్రతిపక్ష హోదా ఇస్తేనే ప్రజల గురించి సభకు వచ్చి మాట్లాడతానని జగన్ చెప్పడాన్ని ఎవరు హర్షించడం లేదు. పైగా ప్రజల మధ్యకు జగన్మోహన్ రెడ్డి వచ్చింది చాలా తక్కువ. ప్రస్తుతం ఆయన తన సొంత పార్టీ నేతల అరెస్టు సమయంలోను.. వారి ఇళ్లల్లో పరామర్శలకు.. వివాహాలకు మాత్రమే హాజరయ్యారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళనల సమయంలో సైతం ఆయన హాజరుకావడం లేదు. అదికూడా ఆ పార్టీ గ్రాఫ్ తగ్గించింది. పైగా స్థానికంగా కూడా ఉండడం లేదు. ఇతర రాష్ట్రంలో నాలుగు రోజులు పాటు ఉంటే.. తాడేపల్లి లో మూడు రోజులు గడుపుతున్నారు. వీకెండ్ సర్వీసులు బెంగళూరు నుంచి ఉండడంతో ప్రజలు పెద్దగా నమ్మడం లేదు జగన్మోహన్ రెడ్డిని. అన్నింటికీ మించి వైఫల్యాలను అధిగమించడం లేదు ఆ పార్టీ.టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తెస్తోంది. దీనిని ఆహ్వానించడం లేదు జగన్మోహన్ రెడ్డి. విశాఖకు ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అనుబంధా ఐటీ పరిశ్రమలు వచ్చాయి. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగింది. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. అమరావతిలో అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. వీటికి ఆహ్వానించక పోగా.. భూ సమీకరణ, భూ సేకరణ పేరుతో అడ్డు తగులుతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. ఇలాంటి కారణాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుంది తప్ప.. ఎంత మాత్రం పెరగడం లేదన్నది విశ్లేషకుల మాట. చూడాలి ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో..

# చిన్న నేతలపై జ'గన్'

# ఎలివేషన్ ఇస్తున్న మాజీ సీఎం



కర్నూలు, మే 18, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తహతహలాడుతోంది. 2029 ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. అందుకోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీలో చేరికలను ప్రోత్సహించి.. బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి శ్రీనివాసరావు అనే నేతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పేరులో మోపిదేవి ఉండడంతో.. ఒకప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు సమీప బంధువు అని అంతా భావించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయనకు అక్షరాల 2800 ఓట్లు వచ్చాయని.. నోటాకు కంటే కాస్త ఎక్కువ ఓట్లు అని ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరికల విషయంలో ఇప్పుడు భిన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో చేరేందుకు హేమా హేమీలు ముందుకు వచ్చేవారు. అటువంటిది ఓ రెండు వేల ఓట్లు వచ్చిన నాయకుడిని చేర్చుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ ఇప్పుడు హైలెట్ అవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సాకే శైలజానాథ్ చేరిన తర్వాత.. పెద్ద పెద్ద తలకాయలు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు చిన్న నాయకులను సైతం చేర్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అంత ఆసక్తి చూపిస్తుండడం మాత్రం విశేషం. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి సన్నిహితులకు కనీస స్థానం లేదు ఆ పార్టీలో. ఇప్పుడు వారిని రమ్మంటూ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ చిన్న నాయకులను సైతం పార్టీలో చేర్చుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతి ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు జగన్ మోహన్ రెడ్డి. ఎంతోమంది నేతలకు అవకాశాలు కల్పించారు. 151 మందికి ఎమ్మెల్యేలుగా ఛాన్స్ ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎంపీలుగా అవకాశం ఇచ్చారు. ఓ 50 మంది వరకు మంత్రులుగా ఛాన్స్ కల్పించారు. వందలాది మందికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఓ చిన్న నేతను పార్టీలో చేర్చుకునే క్రమంలో ఇస్తున్న ప్రాధాన్యం అంతా ఇంత కాదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కలిసేందుకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదు. అటువంటిది ఇప్పుడు ఒక చిన్న నాయకుడు కూడా పెద్ద నేతగా పరిగణిస్తుండడం మాత్రం గొప్ప విషయం..

కర్నూలులో సైతం

కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో పర్యటించారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మంత్రిగా ఉన్న టీజీ భరత్ పైనే ఆరోపణలు చేశారు. అనేక రకాల విమర్శలు చేశారు. అదే స్థాయిలో టిడిపి నుంచి ఆయనపై కౌంటర్ అటాక్ ప్రారంభం అయింది. ఏదైనా వివాదం సృష్టించాలి అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రంగంలోకి దిగుతారు అనేది టిడిపి నేతలు వాదన. జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్న మనిషిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఒక విమర్శ ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు టిడిపి నేతలు. ఆయన కంటే వెనుక రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సోదరి, అంటే పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాత్రం చట్టసభలకు ఇంతవరకు ఎన్నిక కాలేకపోయారు.కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఉంది. ఆ ఫ్యామిలీ ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి కూడా ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మంత్రి పదవి చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సైతం టిడిపి ద్వారా ఎన్నో పదవులు పొందారు. చట్టసభలకు ఎన్నికయ్యారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు కుమారుడే సిద్ధార్థ రెడ్డి. ఆయనపై పలుమార్లు కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ తరహాలో కామెంట్స్ చేస్తుంటారు. తనకు జైలు జీవితం కొత్త కాదు అన్నట్టు మాట్లాడుతుంటారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే సిద్ధార్థ రెడ్డి సైతం వైసీపీలో చేరారు. అయితే రాజశేఖర్ రెడ్డి తిరిగి బిజెపిలోకి వచ్చి అక్కడి నుంచి.. టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం ఆయన కుమార్తె ఎంపీగా ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. పిట్ట కథలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతుంటారు. అయితే చట్టసభలకు ఇంతవరకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. పక్క జిల్లాల్లో సైతం చాలామంది నేతలకు అవకాశం కల్పించింది జగన్మోహన్ రెడ్డి. అటువంటిది ఉద్దేశపూర్వకంగానే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సొంత నియోజకవర్గం నందికొట్కూరు ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. మరి అటువంటప్పుడు సిద్ధార్థ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వచ్చు కదా. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు. 2019లో అవకాశం ఇవ్వలేదు. 2024లో పరిగణలోకి తీసుకోలేదు. అయితే సిద్ధార్థ రెడ్డి మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే తపన పడుతున్నారు. ఎక్కడైనా వివాదాస్పద అంశాలను హైలెట్ చేయాలనుకుంటే జగన్మోహన్ రెడ్డి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ప్రయోగిస్తారన్న టాక్ ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# కొడాలి, వల్లభనేనిలకు క్లాస్

విజయవాడ, మే 18, ఏపీలో అత్యంత హాట్ నియోజకవర్గాలు గుడివాడ, గన్నవరం. కృష్ణాజిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలిచేవి. ఎందుకంటే ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఉండే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ తరచు వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారు. ముఖ్యంగా రాజకీయ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుపై విరుచుకుపడేవారు. ఆయన కుమారుడు లోకేష్ పై సైతం వ్యక్తిగత కామెంట్లు చేసేవారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఈ ఇద్దరు నేతలు ఒక వెలుగు వెలిగారు. ఇందులో కొడాలి నాని మంత్రిగా కూడా వ్యవహరించారు. అటు వంశీ మోహన్ ఎమ్మెల్యే గా ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో ఆ ఇద్దరూ ఓడిపోయారు. ముందుగా అనారోగ్యానికి గురయ్యారు. ఇంకొకరు జైలుకు వెళ్లి అనారోగ్యం పాలయ్యారు. అయితే ఇప్పుడు ఆ ఇద్దరూ నియోజకవర్గాలకు దూరంగా ఉన్నారు. దీంతో వైసిపి కార్యకలాపాలు నిలిచిపోయాయి. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పిలిచి మాట్లాడినట్లు తెలుస్తోంది.మొన్ననే రేపల్లెలో మోపిదేవి శ్రీనివాసరావు అనే కాంగ్రెస్ నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మొన్నటి ఎన్నికల్లో నోటా తో సమానంగా ఓట్లు వచ్చాయి. అయినా సరే అవసరం ఉంది కాబట్టి జగన్మోహన్ రెడ్డి మోపిదేవి శ్రీనివాసరావును పిలిచి పార్టీ కండువా కప్పారు. స్థానిక వైసీపీ ఇన్చార్జ్ మోహన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని.. ఆయన గెలుపు బాధ్యతలు తీసుకుంటే.. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నామినేటెడ్ పదవి ఇస్తానని జగన్ హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు గుడివాడ తో పాటు గన్నవరంలో అదే ఫార్ములా తో అడుగులు వేస్తున్నారట జగన్. అందుకే ఆ ఇద్దరు నేతలను పిలిచి చర్చించారట. వారి అభిప్రాయాన్ని సేకరించారట.గుడివాడలో ఇవే తనకు చివరి ఎన్నికలు అని కొడాలి నాని మొన్న ప్రకటించారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా గుడివాడలో పార్టీ యాక్టివిటీస్ తగ్గాయి. అదే సమయంలో టిడిపి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దూసుకుపోతున్నారు. గన్నవరం లో కూడా అదే పరిస్థితి. అక్కడి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలో బలమైన నేతగా ఎదిగారు. అందుకే ఆ రెండు నియోజకవర్గాల్లో టిడిపి పట్టు బిగించడంతో జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. గుడివాడలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓ ఎన్నారై జగన్మోహన్ రెడ్డికి టచ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు గన్నవరం నియోజకవర్గానికి చెందిన మహిళ నేత సుంకర పద్మశ్రీ సైతం వైసీపీలోకి వచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ఆమె కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలిగా ఉన్నారు. పిసిసి అధ్యక్ష పదవి ఆశించారు. షర్మిల రూపంలో ఆమెకు ఛాన్స్ మిస్సయింది. అందుకే ఆమె వైసీపీ వైపు చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఇద్దరు నేతలను పిలిచి పార్టీలోకి కొత్తవారు వస్తున్నారని.. ఉంటే మీరు రంగంలో ఉండండి.. లేకుంటే వారికి ఛాన్స్ ఇస్తానంటూ జగన్మోహన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్లు సమాచారం.

# ఫేక్ కరెన్సీ గ్యాంగ్‌తో పోలీసులు

నెల్లూరు మే 18 చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు (జీడి నెల్లూరు) పరిధిలో దొంగనోట్ల ముఠా కలకలం రేపింది. తాము పోలీసులం అని బెదిరించి. కొబ్బరికాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన వ్యాపారుల వద్ద నుంచి రూ. 10 లక్షల అసలు నగదును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ కేసులో అత్యంత షాకింగ్ విషయమేమిటంటే.. దొంగనోట్లు మార్పిడి చేసే ఈ ముఠాతో చేతులు కలిపి చిత్తూరు ట్రాఫిక్ ఏఎస్ఐ లోకనాథం, ఏఆర్ కానిస్టేబుల్ రవి తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే దొంగలతో కలిసి దోపిడీకి ప్లాన్ చేయడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.పోలీసుల వివరాల ప్రకారం.. జీడి నెల్లూరు మిట్ట హరిజనవాడకు చెందిన సెల్వం, దేవా, తమిళనాడులోని వేలూరుకు చెందిన ఇళంగోవన్, చిత్తూరు ట్రాఫిక్ ఏఎస్సై లోకనాథం, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రవి కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. తాము తక్కువ ధరకే దొంగనోట్లు ఇస్తామంటూ తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మంజు, విజయ్ అనే వ్యక్తులకు ఎర వేశారు. పది లక్షలు ఇస్తే అందుకు కోటి రూపాయల ఫేక్ కరెన్సీ ఇస్తామని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితులు రూ. 10 లక్షల అసలు నగదు తీసుకుని వారు చెప్పినట్లుగానే గంగాధర నెల్లూరుకు వచ్చారు. బాధితులు అక్కడికి చేరుకోగానే.. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం ఏఎస్ఐ, కానిస్టేబుల్ రంగంలోకి దిగి తాము పోలీసులమంటూ బెదిరించి వారి వద్ద ఉన్న రూ. 10 లక్షల క్యాష్‌ను బలవంతంగా లాక్కొని ముఠాతో కలిసి పరారయ్యారు.ఈ మోసంపై బాధితులు వెంటనే జీడి నెల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాము కేవలం కొబ్బరికాయల వ్యాపారం నిమిత్తం కొనుగోలు చేయడానికి వస్తే.. కొందరు పోలీసులం అని బెదిరించి, దొంగనోట్ల ముఠాతో కలిసి తమను మోసం చేశారని వాపోయారు. బాధితుల ఫిర్యాదుపై గంగాధర నెల్లూరు సీఐ ప్రసాద్ తక్షణమే స్పందించి గాలింపు చర్యలు చేపట్టారు. కేవలం గంటల వ్యవధిలోనే దొంగనోట్ల ముఠా సభ్యులతో పాటు వారికి సహకరించిన పోలీసులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బట్టుకండిగ గ్రామం వద్ద ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సహా ముఠా సభ్యులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీఐ ప్రసాద్.. నిందితులను పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు.

## కోటి 15 లక్షలతో కరాలపాడు గ్రామాభివృద్ధికి శ్రీకారం

## కరాలపాడు టీడీపీ నాయకుడు షేక్ జానీ వెల్లడి

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం లోని కరాలపాడు గ్రామ అభివృద్ధికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కరాలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జానీ విలేకరులతో మాట్లాడుతూ, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, కూటమి ప్రభుత్వ పాలనలో గురజాల నియోజకవర్గం సరికొత్త ప్రగతి పథం వైపు అడుగులు వేస్తోంది అని జానీ అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి యే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షేక్ జానీ అన్నారు. ఇందులో భాగంగానే కరాలపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందనీజలో ఉంచేందుకు రూ. కోటి 15 లక్షల భారీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ మరియు ఇతర ప్రజా ఉపయోగకర పనులను వేగవంతం చేసి పూర్తి చేశారు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నేడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని స్థానిక నాయకులు, ప్రజలు అహర్షం వ్యక్తం చేస్తున్నారు. గురజాల ప్రగతి ప్రస్థానం యరపతినేని ఆధ్వర్యంలో ఇలాగే నిరంతరాయంగా కొనసాగుతుందని షేక్ జానీ ధీమా వ్యక్తం చేశారు.

# 89 శాతం పచ్చదనంతో శేషాచలం అడవులు దేశంలోనే రికార్డ్...

తిరుపతి, మే 18, 89.40 శాతం పచ్చదనంతో తిరుమల గిరులు కళకళలాడుతున్నాయి. అరణ్య సంపద పరిరక్షణలో టీటీడీ అటవీ శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు తీసుకుంటున్నారు. 576 హెక్టార్లలో స్వదేశీ మొక్కల పెంపకం చేపట్టారు. ప్రత్యేక నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరా చేస్తున్నారు. ఏనుగులు, చిరుతలు సహా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకున్నారు. ఆలయ పూజ కైంకర్యాలలో అటవీ శాఖ పాత్ర కీలకంగా మారిందితిరుమల గిరులు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.. ఏకంగా 89.40 శాతం పచ్చదనం కనిపిస్తోంది. 1980 నుంచి టీటీడీ అటవీ శాఖ శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతోంది. కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. తూర్పు కనుమల్లో విస్తరించిన పవిత్ర శేషాచల పర్వత శ్రేణుల్లోని అరణ్య ప్రాంతాలను సంరక్షిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణలో కీలకంగా మారింది. టీటీడీ అటవీ విభాగ పరిధిలో మొత్తం 2719 హెక్టార్ల విస్తీర్ణంలో అరణ్య ప్రాంతం ఉంటే.. తాజా ఎసెఈఫ్ (ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక) ప్రకారం 89.40 శాతం మేర అటవీ ప్రాంతం నమోదైంది. దేశంలోనే అత్యుత్తమైన స్థానంలో నిలిచింది. దాదాపు 2431 హెక్టార్లలో అటవీ ప్రాంతాలు ఉండగా.. వాతావరణ నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణకు దోహదపడుతున్నాయి.డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆధ్వర్యంలో టీటీడీ అటవీ విభాగం కొనసాగుతోంది. మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లు తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు చొప్పున ఉన్నాయి. ఇలా ప్రతి రేంజ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఉంటుంది. అటవీ పరిరక్షణను ఫీల్డ్ స్థాయిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో చేపడుతున్నారు. 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పహారా ఉంటూ అటవీ సంపద సంరక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరు అక్రమ చెట్ల నరికివేత, వేట చర్యలను అరికడుతున్నారు. అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక ఫైర్ లైన్లతో పాటుగా శిక్షణ పొందిన బృందాలు అగ్నిమాపక చర్యలు చేపడుతున్నాయి. ప్రతి ఏంటా 26.5 లక్షల చదరపు మీటర్ల మేర ఫైర్ లైన్లు నిర్వహిస్తున్నారు. టీటీడీ జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం 576 హెక్టార్లలో స్థానిక జాతులైన గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు, రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి వంటి మొక్కలను దశలవారీగా నాటుతున్నారు. ఇప్పటివరకు 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి. అంతేకాదు టీటీడీ పరిధిలోని నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లలో ప్రత్యేక నర్సరీలను నిర్వహిస్తున్నారు. అక్కడ స్థానిక జాతుల మొక్కలు, అలంకార మొక్కలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. ఈ నర్సరీల ద్వారా అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సరఫరా చేస్తున్నారు.శేషాచల అటవీ ప్రాంతంలో ఎన్నో వన్యప్రాణులు నివసిస్తున్నాయి. మానవ ? వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు, గాయపడిన జంతువులను రక్షించేందుకు టీటీడీ అటవీ విభాగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని అటవీ ప్రాంతాల్లో జంతువుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక నీటి గుంతలు ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపుతున్నారు. తిరుమలలో దర్శన క్యూ లైన్ ప్రాంగణాల్లో మూడు స్నేక్ రెస్క్యూ బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంటారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరమైన చెట్లను గుర్తించి తొలగించడం, గాలివానల కారణంగా పడిపోయిన చెట్లను తొలగించడం, రహదారుల పక్కన చెట్ల కొమ్మలను క్రమం తప్పకుండా తొలగిస్తున్నారరు.తిరుమల, టీటీడీ ఆలయ అవసరాల కోసం అవసరమైన శ్రీగంధం చెక్కలు, వంట చెరుకు, దర్భ గడ్డి, ఇతర పూజా సామగ్రిని టీటీడీ ఫారెస్ట్ విభాగం సమకూరుస్తోంది. తిరుమల, తిరుపతిలోని రహదారి డివైడర్లు, ఉద్యానవనాలు, పచ్చదన అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. మొత్తం 24 కిలోమీటర్ల మేర రహదారి డివైడర్లు, 25 ఉద్యానవనాలను సంరక్షిస్తోంది. వీటితో పాటుగా అరుదైన, ఔషధ గుణాలు ఉన్న వృక్ష జాతుల పరిరక్షణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు.ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను కూడా సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం పవిత్ర వనం, దివ్య ఔషధ వనం, పలమనేరు టింబర్ ప్లాంటేషన్, వన్యప్రాణి ఘర్షణల నివారణకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం.. కొండల పచ్చదనం పెంపు వంటి పలు కీలక ప్రాజెక్టులను టీటీడీ ఫారెస్ట్ విభాగం అమలు చేస్తోంది.

# సీఎంలతోనే హోంశాఖలు

హైదరాబాద్, మే 18 ఈ దేశంలో కొత్త ట్రెండ్ పాలనలో సాగుతోంది. ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు. నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్ గా ఉంటుంది. రాజకీయంగా కూడా ఈ శాఖకు ఉన్న గ్లామర్ వేరుగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు. సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ కట్టబెట్టేవారు. అయితే మారిన ట్రెండ్ లో చూస్తే ముఖ్యమంత్రులే ఇంతటి బరువైన శాఖను చూస్తున్నారు. తామే ఆ భారాన్ని మోస్తున్నారు. ముందే చెప్పినట్లుగా లా అండ్ ఆర్డర్ ఇపుడు రాజకీయాలను ప్రభుత్వాల తలరాతను శాసిస్తోంది. దాంతో పాటు ప్రభుత్వంలో నంబర్ టూ గా వేరెవరికో చాన్స్ ఇచ్చి తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకు అదేదో వన్ టూ రెండూ తామే ఉండాలన్న ఆలోచన కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తోంది. అందులే దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు. దళపతిగా వెండి తెరను ఏలిన విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక కీలక శాఖలను మంత్రులకు కేటాయించారు. ఆయనతో పాటు తొమ్మిది మంది మాత్రమే ఈ నెల 10న ప్రమాణం చేశారు. వారందరికీ తాజాగా ఆయన శాఖలు ప్రకటించారు. అందులో కీలకమైన హోం శాఖను విజయ్ తన వద్దనే ఉంచుకోవడం విశేషం. దాంతో ఆయన హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ప్రత్యక్ష బాధ్యతలను స్వయంగా నిర్వహించనున్నారు. ఒక విధంగా ముఖ్యమంత్రిగా బాధ్యలతో పాటు హోం శాఖ కూడా కీలకమే కానీ విజయ్ మాత్రం ప్రతిష్టగా తీసుకుని తమిళనాడులో లా అండ్ ఆర్డర్ కి తానే పూర్తి బాధ్యత వహించాలని అనుకుంటున్నారు. : ఇక తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే మొదటి నుంచి తన వద్దనే హోం శాఖను ఉంచుకున్నారు. తెలంగాణా కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్లు ఉన్నారు. కానీ ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తితో శ్రద్ధతో ఈ శాఖను రెండున్నరేళ్ళగా చూస్తున్నారు.ఆయన స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలు సాధారణ పరిపాలన విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. అలా గట్టి హోం మంత్రిగానే పేరు తెచ్చుకున్నారు. ఇక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర హోం మంత్రిగానూ కొనసాగుతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా తన విధులతో పాటు ఈ పదవిని కూడా నిర్వహిస్తున్నారు. ఒక చాలెంజ్ గా ఆయన స్టేట్ లో లా అండ్ ఆర్డర్ ని నడిపిస్తున్నారుమమతా బెనర్జీని దించేసి పశ్చిమ బెంగాల్ కి తొమ్మిదవ ముఖ్యమంత్రిగా తాజాగా ప్రమాణం చేసిన సువేందు అధికారి హోం మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన రాష్ట్ర హోం కొండ ప్రాంతాల వ్యవహారాల విభాగ శాఖలను చూస్తున్నారు. బెంగాల్ లో లా అండ్ ఆర్డర్ కత్తి మీద సాము లాంటిది. దాంతో పాటు ఢీ అంటే ఢీ గా రాజకీయం సాగుతుంది. దాంతో సువేందు అధికారి ఈ అతి ముఖ్య బాధ్యతలను తానే భుజాల మీద వేసుకున్నారు. మంత్రి షేర్ చేసిన క్రేజీ వీడియో వైరల్ ఇక దక్షిణాన కేరళం రాష్ట్రానికి నిన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరయి విజయన్ మొదటి రెండవ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు రెండింటిలోనూ హోం మంత్రిగా తానే పనిచేశారు.ఆయన హోం శాఖతో పాటు సాధారణ పరిపాలన, నిఘా సమాచార సాంకేతిక శాఖలను కూడా తన వద్దే ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపారు. ఇదే తీరున చూస్తే మధ్యప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రి ఎవరూ లేరు. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రిని తీసుకోలేదు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నారు. వీరంతా అదే దారిలో : అంతే కాదు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రస్తుతం హోం వ్యవహారాలు న్యాయ శాఖలను నిర్వహిస్తున్నారు. ఆయన మార్చి 2022 లో మంత్రివర్గాన్నిఏర్పాటు చేసినప్పటి నుంచి హోం మంత్రిత్వ శాఖ తన వద్దనే ఉంచుకున్నారు. బీహార్ కి కొత్త ముఖ్యమంత్రి అయిన సామ్రాట్ చౌదరి హోం, సాధారణ పరిపాలన, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్, పౌర విమానయానం, ఎన్నికలు వంటి కీలకమైన, అత్యంత ప్రాధాన్యత గల పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఇతర క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా కేటాయించని అన్ని శాఖలను కూడా ఆయన తన వద్దే ఉంచుకున్నారు. ఇలా అనేక మంది ముఖ్యమంత్రులు హోం శాఖ తమ వద్దనే ఉంచుకున్నారు.

## బిస్వా లోగో మార్పు

కోల్ కత్తా మే 18, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి సొంత రాష్ట్రం మీద విపరీతమైన ప్రేమ ఉండాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజల మీద అపారమైన గౌరవం ఉండాలి. మాతృభూమి అభివృద్ధి కోసం రకరకాల పనులు చేయాలి. అలాంటివారు జనాల్లో ఉండిపోతారు. జనాల మదిలో శాశ్వతంగా నిలిచిపోతారు. కానీ కొంతమంది అధికారంలోకి రాకముందు మాతృ భూమిని ప్రేమిస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ద్వేషాన్ని పెంచుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తారు. చివరికి జనాలు వద్దని ఓడిస్తే.. తలవంచుకుంటారు. ఇప్పుడు ఈ పరిస్థితి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వచ్చింది.బెంగాల్ రాష్ట్రాన్ని 15 సంవత్సరాల పాటు మమత బెనర్జీ పరిపాలించారు.. 15 సంవత్సరాల కాలంలో మమత ఎంత చేయాలో అంత చేశారు. మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు తెర లేపారు. చివరికి తాను ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఔన్నత్యాన్ని కూడా దెబ్బతీశారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఆ మూలాలను తొలగిస్తోంది. శుభ్రమైన బెంగాల్ రాష్ట్రాన్ని నిర్మిస్తోంది. ఒక ముక్కలో చెప్పాలంటే బెంగాల్ రాష్ట్రంలో స్వచ్ఛభారత్ చేస్తోంది.మమత బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిస్వా బంగ్లా అనే లోగోను ఏర్పాటు చేశారు. దీనిని రాష్ట్ర చిహ్నంగా ప్రకటించారు. 2013 సెప్టెంబర్ 16న బిస్వా బంగ్లా బ్రాండ్ లోగోను మమత మొదలుపెట్టారు. బి అనే బెంగాలీ అక్షరం చుట్టూ సంస్కృతి.. సంప్రదాయాలు.. చేతి వృత్తులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఈ లోగో రూపొందించారు. పశ్చిమ బెంగాల్లో మమత పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ లోగో అధికారిక బ్రాండింగ్ చిహ్నంగా ఉండేది.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ లోగో స్థానంలో కొత్త లోగోను తెచ్చారు.. మన దేశ జాతీయ చిహ్నమైన అశోక స్తంభాన్ని ఆ లోగో స్థానంలో ఏర్పాటు చేస్తున్నారు. బెంగాల్ రాష్ట్రంలో ఉన్న సాల్ట్ లేక్ స్టేడియంలో బిస్వా బంగ్లా లోగోను తొలగించి దాని స్థానంలో జాతీయ చిహ్నాన్ని అమర్చారు. అయితే ఇది ఇక్కడితోనే ఆగిపోలేదు.. బెంగాల్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిజిటల్ వేదికలలో కూడా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ఈ లోగోలో తెలుపు, నీలం రంగుల స్థానంలో కాషాయం రంగును జత చేసింది.

# భారీగా టూ ఇయర్స్ వేడుకలు

విజయవాడ, మే 18, ఏపీలో టీడీపీ కూటమి పాలనకు రెండేళ్లు పూర్తి కావొస్తోంది. జూన్ 12వ తేదీతో కూటమి పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి రెండేళ్లు పూర్తి అయ్యి.. మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. జూన్ 12వ కొత్త వితంతు పింఛన్లు జారీ చేయనున్నట్లు మంత్రి ఆదివారం ప్రకటించారు. నెలకు రూ.4 వేలు చొప్పున వీరికి అందించనున్నారు.కొత్త పింఛన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొలుత వితంతు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించిన ఏపీ ప్రభుత్వం.. ఇందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 12న వితంతు పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడిన అచ్చెన్నాయుడు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో జూన్ 12 నుంచి కొత్త వితంతు పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వితంతువుల పింఛన్ల కింద 1.53 లక్షల మంది వరకూ అర్హులుంటారని సెర్ప్ అంచనా వేస్తోంది. నెలకు రూ.4వేల చొప్పున లక్షా 53 వేల మందికి వితంతు పింఛన్లు అందించేందుకు సుమారుగా రూ.61 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక స్పౌజ్ పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. స్పౌజ్ కేటగిరి కింద పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే.. అతని పింఛను మరుసటి నెలలోనే అతని భార్య పేరు మీదకు మార్చుతున్నారు. ఈ కేటగిరీ కింద ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా 2.30 లక్షల మందికి కొత్త పింఛన్లు అందించారు.అయితే పింఛను అందని భర్త చనిపోతే పరిస్థితి వేరుగా ఉంది. చనిపోయిన వ్యక్తి భార్యకు వితంతు పింఛన్ అందించటంలో జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జూన్ 12న అర్హులైన వితంతువులకు పింఛన్లు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వితంతువుల తర్వాత అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. కొత్త దివ్యాంగ పింఛన్ల కోసం ఇప్పటికే చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారికి పింఛన్ అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# క్రీడా,యువజన వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రులు పొన్నం, వాకిటి



హైదరాబాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన క్రీడా, యువజన వారోత్సవాలలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గోన్నారు.

ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో జరిగిన జుంబా కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన మరియు క్రీడా వారోత్సవాలు జరగనున్నాయి. ఐదు కిలోమీటర్ల వాకథాన్ మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవిచ ను జెండా ఊపి ప్రారంభించారు.

# జిహాదీ డ్రగ 'క్యాప్టగన్ కలకలం...

న్యూఢిల్లీ, మే 18, (న్యూస్ పల్స్) దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు.అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు.ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించుకుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ.ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంతర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారంభించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

# ట్రోల్స్ కే సోషల్ మీడియా పరిమితమా...

హైదరాబాద్, మే 18, తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ పార్టీకి బలమైన మీడియా ఉంది. ఒకవైపు ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ప్రింట్ మీడియా కూడా సొంతంగా ఏర్పాటు చేసుకుంది. అయితే.. 2023 ఎన్నికల్లో ఈ మీడియా పార్టీని గట్టెంక్కించలేక పోయింది. అంతేకాదు.. గ్రామీణ ఓటరు నాడిని కూడా పట్టుకోలేక పోయింది. ఫలితం గా నగరాల్లో కొంత మేరకు ఫర్వాలేదని అనిపించినా.. గ్రామీణ స్థాయిలో పార్టీ పరాజయం పాలైంది. ఇక, వచ్చే ఎన్నికలకు సంబంధించి పార్టీ ఇప్పటి నుంచే కసరత్తు ముమ్మరం చేస్తోంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేయడంతోపాటు.. నాయకులను కూడా ముందుండి నడిపించాలని ఇటీవలే సీనియర్ నాయకులకు పార్టీ సుప్రీం కేసీఆర్ తేల్చి చెప్పారు. ఇదే సమయంలో సోషల్ మీడియా ప్రస్తావన కూడా వచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియా చాలా యాక్టివ్‌గా ఉందని కేటీఆర్ చెప్పగా.. అదేం లేదని.. హరీష్ రావు వ్యాఖ్యానించినట్టు తెలిసింది. సోషల్ మీడియా కేవలం ట్రోల్స్, విమర్శలకే పరిమితం అవుతోందన్నది హరీష్ రావు వాదనగా ఉంది. అలా కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజల నాడిని.. పట్టుకునే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. దీనిపై ఒకరిద్దరు నాయకులు.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో ప్రజల నాడిని పట్టుకునే విషయంలో బీఆర్ ఎస్ సోషల్ మీడియా పెద్దగా వర్కవుట్ చేయడం లేదన్న వాదన వినిపించింది. ప్రస్తుతం రాజకీయంగా విమర్శలకు.. పోస్టులకు మాత్రమే పరిమితం అవుతోందన్నది ఎక్కువ మందిలో ఉన్న అభిప్రాయం. ఇది ఓటరు నాడిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని కూడా చెబుతున్నారు. వాస్తవానికి ప్రధాన మీడియాతో పోల్చుకుంటే సోషల్ మీడియాకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇస్తుంటాయి. ఈ విషయంలో బీఆర్ ఎస్ కూడా భారీ వింగ్‌ను ఏర్పాటు చేసుకుంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా ప్రస్తుతం రాజకీయ విమర్శలకు.. పోస్టులకు పరిమితం అయిందని.. ప్రజల నాడిని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురాలేకపోతోందన్న అభిప్రాయం వచ్చింది. దీనిని బలోపేతం చేసూఏందుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, మే 18, ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో నేటి నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. వరంగల్ వైపు వెళ్లే రహదారిని మూసివేయడంతో వాహనాలను జీఎస్ఐ, బీరప్పగడ్డ, ఉప్పల్ భగాయత్, ఓఆర్ఆర్ మార్గాలకు మళ్లించారు. ఉప్పల్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను నల్లచెరువు కట్టకు మార్చారు. హబ్సిగూడ-నాగోల్ మార్గానికి ఎలాంటి ఆంక్షలు లేవు. భారీ వాహనాలను హయాత్‌నగర్, ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ మీదుగా మళ్లించారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు అలర్ట్. ఉప్పల్?నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గాను ఉప్పల్ రింగ్ రోడ్డు పరిధిలో నేటి (ఆదివారం) నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాచకొండ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రకటించారు. ఉప్పల్ సర్కిల్‌లో వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. నిర్మాణ సామగ్రి తరలింపు, పిల్లర్ల ఏర్పాటు పనుల దృష్ట్యా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున దారి మళ్లింపులు చేపట్టారు. ఇందులో భాగంగా ఉప్పల్ సర్కిల్‌లో ఉన్న వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను తాత్కాలికంగా నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు.రామంతాపూర్ లేదా హబ్సిగూడ వైపు నుంచి వరంగల్ మార్గంలో వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక భాగం నుంచి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గంలో ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ నగరంలోకి వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులోకి ప్రవేశించి నాగోల్ ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ తీసుకుని నగరం లోపలికి రావాల్సి ఉంటుంది.వరంగల్ నుంచి వచ్చే భారీ సరుకు రవాణా వాహనాలను ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్‌కు మళ్లిస్తారు. అదేవిధంగా వరంగల్‌కు వెళ్లే భారీ వాహనాలను కూడా హయత్‌నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్‌కు మళ్లించనున్నారు. ఇక పీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందే ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ప్రయాణించి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్‌కు చేరుకోవాలి. అక్కడ యూ-టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ నుంచి నాగోల్ వెళ్లాలన్నా.. నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లాలన్నా.. ఉప్పల్ భగాయత్ లేఔట్ మార్గాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు.

కాగా, హబ్సిగూడ నుంచి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని ఆ మార్గం యథాతథంగా కొనసాగుతుందని ఎంఎంసీ కమిషనర్ స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల పాటు వాహనదారులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.

# యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ విస్తరణ

హైదరాబాద్, మే 18, తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఉప్పుగూడ, మలక్‌పేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అమృత్ భారత్ పథకం కింద రూ. 26 కోట్లతో ఉప్పుగూడ స్టేషన్‌ను డిసెంబర్ కల్లా ఆధునీకరిస్తామన్నారు. అలాగే ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా భాగ్యనగరం నుంచి యాదగిరిగుట్ట వరకు రైలును పొడిగించనున్నట్లు ప్రకటించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రంలో 347 కి.మీ. కొత్త రైల్వే లైన్లు వేసినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో రైల్వే రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్‌లోని ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న ప్రయాణికుల మౌలిక వసతుల కల్పన, ఆధునికీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్‌భారత్ స్టేషన్ పథకం కింద ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ను రూ. 26 కోట్ల భారీ బడ్జెట్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులన్నింటినీ రాబోయే డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రజలకు, స్థానిక ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఆయన మలక్‌పేట రైల్వేస్టేషన్‌ను కూడా సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్రగతి పనుల వేగాన్ని సమీక్షించారు.నగర ప్రయాణికులకు తీపి కబురు అందించారు. హైదరాబాద్ నగర శివార్లకు రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని ప్రధాన మార్గం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను పొడిగించనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల నిత్యం వేలాది మంది భక్తులకు, ఉద్యోగులకు తక్కువ ఖర్చుతో కూడిన సురక్షిత ప్రయాణం లభిస్తుందన్నారు. గత పాలకుల హయాంతో పోలిస్తే.. గడిచిన 12 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 347 కిలోమీటర్ల మేర నూతన రైల్వేలైన్లను నిర్మించిందని చెప్పారు. అనేక మార్గాలను విద్యుద్దీకరణ, డబ్లింగ్ పూర్తి చేసిందని ఈ సందర్భంగా ఆయన గణాంకాలతో వివరించారు.హైదరాబాద్‌లోని సబర్బన్ స్టేషన్ల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా కేంద్రం నిధులు కేటాయిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఉప్పుగూడ, మలక్‌పేట వంటి స్టేషన్లలో కేవలం ప్లాట్‌ఫారాల పొడిగింపు మాత్రమే కాకుండా.. ఆధునిక వెయిటింగ్ హాళ్లు, మెరుగైన లైటింగ్ వ్యవస్థ, ఎస్కలేటర్లు, లిఫ్టులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు, సుందరమైన స్టేషన్ ముఖద్వారాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రాంతాల్లో వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలు కూడా పుంజుకుంటాయని, డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తయితే భాగ్యనగర ప్రజలకు అత్యుత్తమ ప్రయాణ అనుభూతి లభిస్తుందని మంత్రి వెల్లడించారు.

# కాన్వాయ్ తగ్గించుకున్న రేవంత్



హైదరాబాద్, మే 18, పశ్చిమాసియా యుద్ధం, హర్మూజ్ జల సంధి మూసివేత కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో చాలా దేశాల్లో చమురు సంక్షోభం నెలకొంది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తదితర దేశాలు ఇప్పటికే ఇంధన ధరలు భారీగా పెంచాయి. క్యూబాలో అయితే లాక్‌డౌన్ ప్రకటించారు. భారత నౌకలకు ఇరాన్ అనుమతి ఇవ్వడంతో తరచుగా నౌకలు వస్తున్నాయి. అయితే చమురు ధరలు పెరగడం, నిల్వలు తగ్గడంతో ప్రధారి మోదీ కూడా ఇంధన పొదుపు పాటించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఇంధన ధరలు పెంచారు. మోదీ పిలుపు మేరకు చాలా రాష్ట్రాల సీఎంలు తమ కాన్వాయ్ తగ్గించుకున్నారు. పొందుపు మంత్రం పాటిస్తున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయినా ప్రధాని పిలుపు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన అధికారిక కాన్వాయ్‌లో ముఖ్యమైన మార్పు చేశారు. ఇకపై నాలుగు వాహనాలతో మాత్రమే కాన్వాయ్ కదులుతుందని ప్రకటించారు. ఇంధన పొదుపు: ప్రధాని మోదీ పిలుపు నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, మంత్రులు తమ వాహనాల వినియోగాన్ని తగ్గించాలనే సందేశం స్పష్టంగా ఉంది. సీఎం రేవంత్ ఈ సందేశానికి ఆచరణాత్మక రూపం ఇచ్చారు. కాన్వాయ్‌లో అధిక వాహనాలు ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్, ప్రజల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను గుర్తించి సీఎం సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించాలని నిర్ణయించారు.ముఖ్యమంత్రి స్వయంగా ఉదాహరణగా నిలవడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మీద ప్రభావం చూపవచ్చు. ఇది 'పైనుంచి కిందికి' మార్పు తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రభుత్వ ఖజానాకు అదనపు భారం తగ్గడం, ఇంధన ఖర్చు తగ్గడం దీర్ఘకాలికంగా మంచి ఫలితాలనిస్తుంది. చిన్న చిన్న మార్పులు కూడా పెద్ద మొత్తంలో పొదుపు తెస్తాయి. ట్రాఫిక్ మధ్యనే ప్రయాణించడం ద్వారా సాధారణ ప్రజల జీవన విధానాన్ని ముఖ్యమంత్రి అనుభవించే అవకాశం ఏర్పడుతుంది. ఇది రాజకీయ నాయకులు ? ప్రజల మధ్య దూరాన్ని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం అమలులో కొన్ని సవాళ్లు ఉండవచ్చు. ముఖ్యంగా భద్రతా పరమైన అంశాలు, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన కదలిక, ట్రాఫిక్ నిర్వహణలో పోలీసు బాధ్యతలునాయకత్వం నిజమైన పరీక్షకేవలం ప్రకటనలు కాకుండా వ్యక్తిగత స్థాయిలో మార్పు తీసుకురావడం రేవంత్ రెడ్డి నాయకత్వ శైలిలో భాగమని చెప్పవచ్చు. ఈ చిన్న అనుసరణ ఇతర రాష్ట్రాలు, అధికారులకు కూడా స్ఫూర్తినివ్వాలి. ఇంధన పొదుపు, ప్రజా సౌకర్యం, ప్రభుత్వ ఖర్చు తగ్గింపు వంటి అంశాల్లో ఈ నిర్ణయం సానుకూల ముద్ర వేస్తుందని ఆశించవచ్చు.

# ఇందూరు కాంగ్రెస్ లో వర్గపోరు, ఘర్షణలు

నిజామాబాద్, భీంగల్ కాంగ్రెస్లో అధ్యక్షుడి నియామకంపై వివాదం చెలరేగింది. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి వ్యతిరేకంగా గిరిజనులు నిరసనకు దిగారు. పార్టీ పదవులు అమ్ముకున్న సునీల్రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. గిరిజన నాయకులను పక్కనబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. భీంగల్లో దిష్టిబొమ్మ దహనం గిరిజన సంఘాలు చేసాయి.

# పది రోజుల్లో రూ.100 పెరిగిన చికెన్



హైదరాబాద్ మే 18, తెలుగు రాష్ట్రాల్లో నాన్‌వెజ్ ప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో చికెన్ ప్రియులు షాకవుతున్నారు. ముఖ్యంగా మేలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. సాధారణంగా మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే చికెన్ రేట్లు, కేవలం 10-15 రోజుల్లోనే కిలోపై రూ.100 వరకు పెరగడం సామాన్యుడికి పెద్ద భారంగా మారింది. ప్రస్తుతం మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ. 350 నుండి రూ. 370 మార్కును దాటగా, కొన్ని ప్రాంతాల్లో రూ. 400 వరకు కూడా విక్రయిస్తున్నారు.ఫాం కేజీ కోడి ధర 115 రూపాయలు ఉంది.. డ్రెస్డ్ చికెన్ 220 ? 240 వరకు.. స్కిన్ లెస్ రూ.250 వరకు ఉంది.. హైదరాబాద్ నగరంలో కేజీ చికెన్ ధర రూ.270 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ. 72 వరకు ఉంది. అయితే.. ప్రాంతాల వారీగా చికెన్ ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.. ఆదివారం కూడా దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతాయని కోళ్ల ఫాం యజమానులు, చికెన్ వ్యాపారస్థులు చెబుతున్నారు.వేసవి ఎండల తీవ్రత: ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం పౌల్ట్రీ రంగాన్ని దెబ్బతీసింది. విపరీతమైన వేడి తట్టుకోలేక కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీనివల్ల ఫారాలలో కోళ్ల ఉత్పత్తి, బరువు గణనీయంగా తగ్గిపోయాయి. ఎండల దెబ్బకు నష్టాలు వస్తుండటంతో పౌల్ట్రీ రైతులు కూడా కొత్త బ్యాచ్‌ల పెంపకంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్‌కు కోళ్ల సరఫరా చాలా వరకు క్షీణించింది. అయితే, ఇదే సమయంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సీజన్ నడుస్తుండటంతో చికెన్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. సప్లై తక్కువగా ఉండి, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధరలకు రెక్కలు వచ్చాయి.వీటికి తోడు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల.. చికెన్ ధరలు పెరిగాయని వ్యాపారస్థులు చెబుతున్నారు.ఈ ధరల పెరుగుదల మరో 15 నుండి 20 రోజుల పాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, జూన్ మొదటి వారంలో వర్షాలు పడి వాతావరణం చల్లబడిన తర్వాతే రేట్లు తగ్గుముఖం పడతాయని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# జూన్ 25 నుండి జూలై 24 వరకు

# మీ ఓటు - మీ బాధ్యత-

హైదరాబాద్, మే 18, ఎన్నికల సంఘం ప్రస్తుతం ఓటర్ల జాబితాను అత్యంత శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించే పనిలో ఉంది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, బోగస్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సాగుతోంది. ముఖ్యంగా తెలంగాణలో జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించనున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులు.మీ ఇంటికి వచ్చే బూత్ లెవల్ అధికారి వద్ద మీ కుటుంబ సభ్యుల వివరాలు ఉన్న ప్రీ-ఫిల్డ్ ఫారమ్‌లు ఉంటాయి. మీ పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ , అడ్రస్ సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేయండి. ఇంట్లో ఎవరైనా మరణించినా లేదా పెళ్లయి వేరే ప్రాంతానికి వెళ్లినా ఆ వివరాలను అధికారులకు తెలిపి జాబితా నుండి తొలగించాలి. మీరు 2002 తర్వాత మొదటిసారి ఓటు నమోదు చేసుకుంటున్నట్లయితే, పుట్టిన తేదీ , నివాస ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి.

మీ ఓటును కాపాడుకోవడానికి 5 ముఖ్య సూత్రాలు

1. ఆన్‌లైన్ వెరిఫికేషన్: మీ ఓటు ఉందో లేదో తెలుసుకోవడానికి వెంటనే ిలనీబివతీబ.వఞతి.ఐనీల.తినిరి(ప్తుబిబిజూబ://ల నీబివతీబ.వఞతి.ఐనీల.తిని) వెబ్‌సైట్ లేదా ఎనీబివతీ ఊవశ్రీజూశ్రీతినివ ంజూజూ ద్వారా చెక్ చేసుకోండి.
2. డ్రాఫ్ట్ రోల్ తనిఖీ: జూలై 31న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితా లో మీ పేరు ఉందో లేదో తప్పనిసరిగా చూసుకోవాలి. పేరు లేకపోతే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేయాలి.
3. మార్పులు చేర్పులు: ఓటు కార్డులో తప్పులుంటే ఫారం-8 ద్వారా సరిదిద్దుకోవచ్చు. అడ్రస్ మారినా ఇదే ఫారం ఉపయోగపడుతుంది.
4. డూప్లికేట్ ఓట్ల తొలగింపు: ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండటం నేరం. కాబట్టి మీ పాత నివాసంలో ఓటును తొలగించి, ప్రస్తుత నివాసంలో మాత్రమే ఉండేలా చూసుకోండి.
5. గుర్తింపు కార్డు (ఇఖఎఅ): మీ వద్ద ఓటర్ ఐడీ కార్డు ఉన్నంత మాత్రాన మీకు ఓటు ఉన్నట్లు కాదు. జాబితాలో పేరు ఉంటేనే మీరు ఓటు వేయగలరు.

సాంకేతికత సాయంతో సులభంగా..

మీరు ఇంటి వద్దే ఉండి కూడా ఓటర్ సేవలను పొందవచ్చు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా మీ అప్లికేషన్ స్టేటస్‌ను ట్రాక్ చేయవచ్చు. బూత్ లెవల్ అధికారుల ఫోన్ నంబర్లు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి. ఒకవేళ బీఎల్ఓలు మీ ఇంటికి రాకపోతే, మీరే స్వయంగా వారిని సంప్రదించి వివరాలు అందించవచ్చు. ఓటర్ల జాబితాలో మీ పేరును భద్రపరుచుకోవడం మీ బాధ్యత అని మర్చిపోవద్దు.

ముఖ్యమైన తేదీలు (తెలంగాణ/ఏపీ అంచనా):

ఇంటింటి సర్వే: జూన్ 25 - జూలై 24, 2026.

ముసాయిదా జాబితా విడుదల: జూలై 31, 2026.

అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 30, 2026 వరకు.

తుది జాబితా ప్రచురణ: అక్టోబర్ 1, 2026.

# కేంద్రమంత్రికి ,ఆయన కొడుకు బండి భగీరథ్కు మంచి బుద్ధి ఇవ్వాలి

హైదరాబాద్ చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద అమ్మవారిని బీఆర్ఎస్ మహిళా నాయకులు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు జరిపారు. కేంద్రమంత్రికి ,ఆయన కొడుకు బండి భగీరథ్కు మంచి బుద్ధి ఇవ్వాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూఐ కేంద్రమంత్రికి భాగ్యలక్ష్మి టెంపుల్ అంటే ఎంతో ఇష్టం.. అందుకే ఇక్కడికే వచ్చాం. ఆయనకు మంచి బుద్ధి వచ్చి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరుకుంటున్నాము. ట్రాన్సపరెంట్గా ఇన్వెస్టిగేషన్ జరగాలి.. ప్రభుత్వం ఒత్తిడులకు లొంగకుండా నిజాలు బయటపెట్టాలి. క్యాబినెట్లో కొనసాగేందుకు నైతిక హక్కు బండి సంజయ్ కు లేదు.. కేంద్ర మంత్రిగా అయనను బర్తరఫ్ చేయాలి. అమ్మవారి సాక్షిగా నిజం బయటపడాలని అన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. నల్గొండ జిల్లా యువతి మృతి



నల్గొండ అమెరికాలో జరగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లాకు చెందిన యువతి మృతి చెందింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టుకు చెందిన గడసు శ్రీనివాస్ రెడ్డి, శోభ దంపతుల పెద్ద కూతురు నవ్య(24), షికాగోలోని రూజ్ వెల్ట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతోంది. స్నేహితులతో కలిసి కారులో పార్ట్ టైమ్ ఉద్యోగానికి వెళుతుండగా, వారి కారును వెనుక నుండి మరో కారు ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వెనుక సీటులో కూర్చోవడంతో నవ్య తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది.

# తెలంగాణలో నూకల జగడం...

నల్గోండ మే 18, నూకల జగడం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. అటు రైతులకు, ఇటు రైస్ మిల్లర్లకు మధ్య ఇది తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేస్తున్నా, తాము దింపుకోలేమంటూ కుండబద్దలు కొట్టినట్టుగా రైస్ మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, రైస్ మిల్లర్లకు ఎదురయ్యే కష్టాలను తొలగిస్తూ..సాఫీగా ధాన్యం కొనుగోళ్లు జరిపేలా చూసి, కావాల్సిన బియ్యాన్ని సేకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా, అసంబద్ధంగా రూపొందించిన నిబంధనల ఫలితమే.. ఈ నూకల జగడం. వాస్తవ పరిస్థితులను తెలిపినా, అటు కేంద్రం నుంచిగానీ.. ఇటు రాష్ట్రం నుంచిగానీ సానుకూల స్పందన రాకపోవడంతో చేసేదేమీ లేక రైస్ మిల్లర్లు సహాయనిరాకణకు దిగుతున్నారుఒక క్వింటాలు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎంతమేర బియ్యాన్ని ఇవ్వాలనేదానిపై రెండు రకాల పద్ధతులు ఉన్నాయి. ఇందులో పాత పద్ధతిలో అయితే.. ముడి బియ్యం (రా రైస్) విషయంలో 25 శాతం బ్రోకెన్ (నూక శాతం)తో కలుపుకుని 67 శాతం బియ్యం ఇవ్వాలని నిబంధన ఉంది.అంటే క్వింటాలు ధాన్యం మిల్లింగ్‌చేసి 67 కిలోల రా రైస్ ఇవ్వాలన్నమాట. ఇందులో 25 శాతం వరకు నూకలు ఉండవచ్చు. అదే బాయిల్డ్ రైస్ విషయంలో అయితే 15 శాతం నూకలతో 68 శాతం బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం కొంత ఇబ్బందికి అవకాశం ఉన్నా.. కిందామీద పడి రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారమే బియ్యం ఇస్తూ వస్తున్నారు. అయితే తాజాగా (రబీ)లో మరో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒప్పించారు. అందుకు అనుగుణంగానే సాధారణంగా ఉండే కోటాకు అదనంగా మరో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకునేందుకు కేంద్రం (ఎఫ్‌సీఐ) అంగీకరించారు. హమ్మయ్య అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ.. అక్కడే అసలు తకరారు మొదలయ్యింది.అదనంగా తీసుకునే 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విషయంలో ఒక క్వింటాలు ధాన్యానికి ఇవ్వాల్సిన బియ్యం విషయంలో కేంద్రం పాత పద్ధతిని పక్కన పెట్టి కొత్త మార్గదర్శకాలను, నిబంధనలను రూపొందించి.. వాటి ప్రకారమే బియ్యం ఇవ్వాలంటూ హుకుం జారీచేసింది.దీనిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లకు పురమాయించింది. రా రైస్ విషయంలో 10 శాతం నూకలతో.. 67 శాతం బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే బాయిల్డ్ రైస్ విషయంలో 5 శాతం నూకలతో 68 శాతం బియ్యాన్ని ఇవ్వాలని కేంద్రం నిబంధనలను రూపొందించింది.నిజానికి పాత పద్ధతిలో రారైస్ అయితే 25 శాతం బ్రోకెన్, బాయిల్డ్ రైస్ అయితే 15 శాతం బ్రోకెన్‌తో బియ్యం ఇవ్వడానికి రైస్ మిల్లర్లకు కాస్త ఇబ్బంది అయినా.. పాటిస్తూ వస్తున్నారు. అయితే అదనంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విషయంలో ఈ నిబంధనలను పూర్తిగా మార్చివేసి రా రైస్ అయితే 10 శాతం నూకతో.. బాయిల్డ్ రైస్ అయితే 5 శాతం నూకతో ఇవ్వాలని కేంద్రం విధించిన నిబంధనలను పేర్కొంటూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యింది.వాస్తవంగా ఉష్ణోగ్రతల ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిద్ధంచేసిన నిబంధనలు పాటించడం ఈ రబీలో కష్టమని మిల్లర్లు తేల్చి చెబుతున్నారు. సాధారణంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు రా రైస్ అయితే 25 శాతం నూకతో 67 శాతం బియ్యాన్ని.. బాయిల్డ్ రైస్ అయితే 15 శాతం నూకతో 68 శాతం బియ్యాన్ని ఇవ్వవచ్చు. కానీ.. ప్రస్తుతం రాష్ట్రంలో 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి.ఈ వేసవిలో 46 డిగ్రీలకుపైగా కూడా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందికూడా. ఈ నేపథ్యంలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు ధాన్యం మిల్లింగ్ చేస్తే.. 25 శాతానికి మించి నూకలు వస్తాయని.. అప్పుడు 67 శాతం రైస్, 68 శాతం బాయిల్డ్ రైస్ రావు. మరి ప్రభుత్వానికి బియ్యాన్ని ఎలా ఇవ్వాలని మిల్లర్లు అడుగుతున్నారు. అందుకే తాము పీకల్లోతు నష్టాల్లో ముంచే అవకాశం ఉన్న ఈ నిబంధనల ప్రకారం బియ్యాన్ని ఇవ్వలేమని కరాకండిగా చెబుతూ.. జిల్లాల వారీగా, రాష్ట్ర స్థాయిలోనూ అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నారు.ఇదిలా ఉండగా, కేంద్రం నుంచి వచ్చిన 10 శాతం నూకతో 67 శాతం రా రైస్ బియ్యం ఇవ్వాలనే నిబంధనను యధాతథంగా అమలుచేస్తూ, అదనంగా వచ్చే నూకలను అలాగే మిల్లర్ల వద్ద నిల్వ చేసుకోవాలని, కేంద్రం నుంచి (ఎఫ్‌సీఐ) వచ్చే తదుపరి ఉత్తర్వుల ప్రకారం ఆ నూకలను ఏం చేయాలనేది నిర్ణయిస్తామని పౌర సరఫరాల శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఇక్కడే మిల్లర్లు మరోసారి తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా 25 శాతానికి మించి నూకలు వచ్చే నేపథ్యంలో.. 10 శాతం నూకలతో 67 శాతం రారైస్‌ను, అలాగే 5 శాతం నూకలతో 68 శాతం బాయిల్డ్ రైస్‌ను ఇవ్వడం ఎలా సాధ్యమంటూ మిల్లర్లు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవ వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే.. రా రైస్ అయితే 25 శాతానికిపైగా, బాయిల్డ్ రైస్ అయితే 15 శాతానికిపైగా నూకలతో ఇవ్వాలనే నిబంధనలు ఉండాలని..కానీ అందుకు విరుద్ధంగా 10 శాతం, 5 శాతం నూకలతో ఇవ్వాలని ఆదేశించడం.. పైగా అదే ఉత్తర్వుల్లో.. మిగిలిన15 శాతం నూకలను రైస్ మిల్లర్ల వద్దే నిల్వ చేయాలని చెప్పడంపై లబోదిబోమంటున్నారు.

అంటే ఒకపక్క 25 శాతం నూకలు రావడం సహజమని ఒప్పుకుంటూనే.. 10 శాతం నూకలతో బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి ఇవ్వాలని చెప్పడంతో నోరెళ్ళబెడుతున్నారు.కేంద్రం రూపొందించిన నిబంధనలను ఒప్పుకుని బియ్యం ఇవ్వాలంటే (10 శాతం, 5 శాతం నూకలతో) అక్రమాలు చే యాల్సిందేనంటూ రైస్ మిల్లర్లు వాపోతున్నారు. నిబంధనల పేరుతో మిల్లర్లను అక్ర మాలు చేసుకునేలా మళ్ళిస్తున్నారా అం టూ మండిపడుతున్నారు. పైగా 25 శాతం నూకలు వస్తాయని చెబుతూనే, 10 శాతం నూకలతో ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా చేయాలని.. మిగిలిన 15 శాతం నూకలను ఏం చేయాలనేది తరువాత నిర్ణయం తీసుకుంటాం.. అప్పటి వరకు మీరే భద్రప ర్చాలని చెప్పడంతో.. వాటిని సంరక్షించలేక.. ఇటు ఇవ్వాల్సినంత బియ్యాన్ని ఇవ్వ లేక.. అక్రమాలకు పాల్పడటమో.. లేక ఆస్తులను అమ్ముకోవడం తప్పితే గత్యంతరం లేదని మిల్లర్లు వాపోతున్నారు.ఈ నూకల కయ్యం కారణంగానే.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వేగంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ళకు అనుగుణంగా రవాణా వేగంగా సాగడం లేదు. ఈ నిబంధనల ప్రకారం తాము బియ్యం ఇవ్వలేమని, అందుకే తాము ధాన్యం తీసుకోమంటూ రైస్ మిల్లర్లు భీష్మించారు. బలవంతంగా లారీల్లో ధాన్యాన్ని పంపిస్తున్నప్పటికీ.. దింపుకోకుండా మిల్లర్లు వెనక్కి పంపించడమో.. లేక వెయిటింగ్‌లో పెట్టడమో చేస్తున్నట్టుగా సమాచారం రాష్ట్ర వ్యాప్తంగా లారీల కొరత, పేరుకు పోయిన ధాన్యం.. కొనుగోళ్లలో స్థంభన.. వెరసి రైతన్నలు రోడ్లపైకి వస్తున్నట్టుగా అధికారులుకూడా అంచనావేస్తున్నారు. మొత్తానికి కేంద్రం రూపొందించిన 'నూకల' శాతం కాస్తా.. ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్యన యుద్ధంగా మారడంతో.. ఆ ప్రభావం రాష్ట్ర రైతాంగానికి చుట్టుకుంది.

అటు ప్రభుత్వం, ఇటు రైతులు.. మరోవంక రైస్ మిల్లర్ల మధ్యన ట్రయాంగిల్ వార్‌లా మారింది. దీనిపై ప్రభుత్వమే చొరవ తీసుకుని ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు మార్చితే.. ధాన్యాన్ని తీసుకోవడానికి సిద్ధమంటూ రైస్ మిల్లర్లు చెబుతున్నారు. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి..!

## ధాన్యం కొనుగోలులో జాప్యం మనస్తాపంతో రైతు అత్మహత్యాయత్నం

జనగామ ధాన్యం కొనుగోలులో జాప్యం పై మనస్తాపం చెంది ఒంటిపై డీజిల్ పోసుకొని రైతు ఆత్మహత్యయత్నం చేసాడుజ జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం ఏనెభావి గ్రామంలో ధాన్యం కొనుగోలులో జాప్యం పై మనస్తాపం చెందిన రైతు తిరుమలేష్ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసారు. తోటి రైతులు అయన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. గత నెల రోజులుగా కళ్ళంలో దాన్యం పోసి కొనుగోలు కోసం రైతులు ఎదురు చూస్తున్ఆనరు. టోకెన్ సిస్టమ్ ద్వారా ధాన్యం కాంటా వేస్తామని చెప్పి నెలరోజులుగా కొనుగోలు కేంద్రం యొక్క కాలయాపన చేస్తున్నరని ఆరోపించారు. తన టోకెన్ నెంబర్ 16 వచ్చినా అతనివి కాకుండా తరువాత వచ్చిన రైతుల దాన్యం కాంటా వేయడం పై అధికారులను తిరుమలేష్ ప్రశ్నించాడు. నీ టోకెన్ నెంబర్ 16 కాదు 76 అని నిర్వాహకులు మాటమార్చారని తిరుమలేష్ ఆరోపించాడు. నెల రోజులకు పైగా దాన్యం కళ్ళంలో పెట్టి కొనుగోలు కోసం ఎదురు చూసి.. ఇంకా ఎన్ని నెలలు కళ్ళంలోనే ఉంచుతారంటూ అసహనం వ్యక్తం చేస్తూ ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసాడు.

## పోక్సో కేసులో బండి భగీరథ్ స్నేహితుల విచారణ

హైదరాబాద్ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ కేసులో పోలీసులు భగీరథ్ స్నేహితులను ప్రశ్నించాడనికి సిద్దమయ్యారు. శనివారం రాత్రి లొంగిపోయిన బండి భగీరథ్ను, బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా, ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రశ్నించారు. బాధితురాలిపై అఘాయిత్యం జరిగిన సమయంలో అక్కడే ఉన్న భగీరథ్ స్నేహితులు, ఘటన అనంతరం రాజీ కోసం ప్రయత్నించారని ఫిర్యాదులో 10 మంది పేర్లను బాధితురాలి తల్లి పేర్కోన్నారు. ఈ నేపథ్యంలో మరిన్ని వివరాల కోసం భగీరథ్ స్నేహితులను కూడా పోలీసులు విచారించనున్నట్లు సమాచారం. మరోవైపు, బండి భగీరథ్పై మరో సెక్షన్ ఃబొ 64(2)(ఓ) సెక్షన్ నమోదు చేసారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడని మరో సెక్షన్ను పోలీసులు జత చేసారు.

## జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల అనుచరుల వీరంగం

జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల అనుచరులు వీరంగం సృష్టించారు. ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర ఇంటిపై జ్యోతుల అనుచరులు దాడికు దిగారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నవీన్ అవినీతిపై పాటంశెట్టి ప్రెస్ మీట్ పెట్టారని తెలియడంతో పాటంశెట్టి ఇంటికి వెళ్లి జ్యోతుల అనుచరులు రచ్చ రచ్చ చేసారు. ప్రెస్మీట్లో తామూ కూర్చుంటామని పాటంశెట్టి ఇంటికి వెళ్లి గొడవ చేసారు. తరువాత పాటంశెట్టి అనుచరులపై దాడికు దిగారు. ఘటనపై పాటంశెట్టి మండిపడ్డారు. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా జగ్గంపేటలో దోపిడీ.. అవినీతిపై ప్రెస్మీట్ పెట్టాలనుకున్నా. బూరుగుపూడిలో నా ఇంటికి వచ్చి ఎమ్మెల్యే జ్యోతుల అనుచరులు మాపై దాడి చేసారు. అవినీతిపై ప్రశ్నించమని గత ఎన్నికల్లో చంద్రబాబు జగ్గంపేటలో చెప్పారు. ఇప్పుడు అదే అవినీతిపై ప్రశ్నించిన నా గొంతు నొక్కేస్తారా..? దళిత నాయకులను పంపి మాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలను ఎమ్మెల్యే జ్యోతుల కుట్ర చేస్తున్నారు. నన్ను అణిచివేసి..జైలుకు పంపించాలనుకుంటే నేను సిద్దమని అన్నారు.

## హుజురాబాద్ లో బీఆర్ఎస్ నిరసన

హుజురాబాద్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

## సిరిసిల్లలో బీజేపీ, బీఆర్ఎస్ ఘర్షణ

సిరిసిల్ల బండి సంజయ్ కేంద్ర మంత్రి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల నేతన్న చౌరస్తాలో నిరసనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులు, బీజేపీ కార్యకర్తల మధ్యల ఘర్షణ వాతావరణం నెలకొంది. శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడతామని రెండు రోజుల క్రితం పోలీసుల నుండి పర్మిషన్ తీసుకున్నామని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నాయి. బీఆర్ఎస్ శ్రేణులకు వ్యతిరేకంగా నేతన్న చౌరస్తాకు బీజేపీ కార్యకర్తలు దూసుకువచ్చి బీఆర్ఎస్ శ్రేణులపై దాడి చేసారని ఆరోపించారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో ఉంటే మైనర్ బాలికకు న్యాయం జరగదంటూ బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్. బండి భగీరథ్, సంజయ్కు మద్దతుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేసారు. ఘర్షణ నేపథ్యంలో పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జ్ చేసారు.

## ఏనుగుల గుంపు సంచారం స్థంభించిన రాకపోకలు



తిరుపతి భాకరాపేట కనుమ రహదారిలో ఏనుగుల గుంపు సంచారంతో సుమారు గంటపాటుగా రాకపోకలు స్తంభించిపోయాయి. ఏనుగుల గుంపు సంచారం పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందించారు. అటవీ శాఖ ఉన్నతాధికారులను అప్రమత్తం చేసి రాత్రిపూట ప్రయాణికులకు, వాహన చోదకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొద్దిరోజుల పాటు గస్తీ నిర్వహించాలని అటవీశాఖ అధికారులు ఆదేశించారు.

సుమారు గంటపాటు కనుమ రహదారిలో స్తంభించిన రాకపోకలు... అందులో రెండు అంబులెన్సులు ఉండడంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేర్చాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆటవీ అధికారులు, పోలీసులు ఏనుగులను రహదారిపై నుండి దట్టమైన అటవీ ప్రాంతంలోకి తరిమేసి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

## శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### దివ్య సుగంధ జలాలతో ఆలయ శుద్ధిపవిత్ర పరిమళాలతో పుణ్యక్షేత్రం పరవశం

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సోమవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించారు. మే 23 నుండి 31వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు సంప్రదాయబద్ధంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీఆండాళ్ అమ్మవారి ఆలయం, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణాలను పవిత్ర జలాలతో శుద్ధి చేశారు.అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తి పరిమళాలతో నిండిపోయింది.తదనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

## అమలాపురంలో వైకాపా నిరసనలు

అమలాపురం రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్ మరియు డీజిల్ ధరలను పెంచడాన్ని తీవ్రంగా నిరసిస్తూ అమలాపురంలో వైకాపా నేతలు అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ ఆధ్యర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, జున్నూరి రామారావు, కటకంశెట్టి ఆదిత్య, కుడిపూడి బాబు, మట్టపర్తి నాగేంద్ర, వంగా గిరిజా కుమారి, రెడ్డి సత్య నాగేంద్రమణి, కుడిపూడి భరత్, కొనుకు బాపూజీ, ఇళ్ల శేషారావు, ఖాదర్, సత్యం కాపు, అంబికా శ్రీను, జానా గణేష్, కేత భానుతేజ, తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్లు నరికివేయడంపై సుప్రీం కోర్టు స్టే

హైదరాబాద్ కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్లు నరికివేయడంపై సుప్రీం కోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ జూలై 27వ తేదీకి వాయిదా వేసింది. తదుపరి విచారణ వరకు 25 నుండి 30 మీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్లో చెట్లు నరకడంపై స్టే విధించింది. ప్రభుత్వం ఎకో సెన్సిటివ్ జోన్ విస్తీర్ణతను తగ్గిస్తుందని, హైకోర్టు సెలవులను అదునుగా తీసుకుని చెట్లు నరికివేస్తుందని సుప్రీంకోర్టుకు సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి తెలిపారు.

## చిరు వ్యాపారుల కుండల పగలగొట్టిన దుండగులు

నరసరావుపేట పల్నాడు రోడ్లోని పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మందుబాబులు వీరంగం సృష్టించారు. రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు మద్యం తాగి, రోడ్డు పక్కన అమ్మకానికి ఉంచిన వ్యాపారుల కుండలను పగలగొట్టారు. అంతేకాకుండా పక్కనే ఉన్న దుకాణాల తాళాలు కూడా పగులగొట్టారని బాధితులు వాపోయారు. పొట్టకూటికోసం వేసవి వ్యాపారం చేసుకుంటున్న తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## బద్వేల్ లో పెట్రోల్ రేటు పెంపు పై వైసీపీ శ్రేణులు పోరుబాట

### ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం




బద్వేలు లో సోమవారం పెట్రోలు రేటు పెంపుకు నిరసనగా వైయస్ఆర్సిపి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి, బద్వేలు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న రాష్ట్రంలో ఒక్క సంక్షేమ పథకం అమలు చేసిన ఆనవాలే లేవని ఎమ్మెల్యే తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఐదు సంవత్సరాలకు గాను చేసిన అప్పు 3.3 లక్షల కోట్లు అయితే,ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకె 3,56,455 లక్షల కోట్లు అప్పు చేశారని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో శ్రీలంకగా మారిందని చెబుతూ, రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంపద సృష్టిస్తానని అదే సంపద రాష్ట్ర ప్రజలకు పంచి పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన వ్యాఖ్యలు ఏమయ్యా అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, పక్క రాష్ట్రంలో 103 రు పెట్రోల్ రేటు ఉంటే మన రాష్ట్రంలో 113 రు పెట్రోల్ రేటు ఉందని, పెట్రోల్ రేటు తగ్గించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, రాష్ట్రంలో రోజుకి డీజిల్ పై 3 కోట్లు, పెట్రోల్ పై 6 కోట్లు భారం ప్రజలపై పడుతుందని, గత ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ రేట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ సెల్ఫీలు తీసుకున్నారని, ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతున్న ఎందుకు స్పందించడం లేదని ఆమె తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగకపోగా ఎన్నో అక్రమాలు, అన్యాయాలు, దోపిడీలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ప్రజలే చంద్రబాబు నాయుడుకి 2029 లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్లో యువకుడు అనుమానాస్పద మృతి



రంగారెడ్డి మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ శివారులోని వ్యాస ఫామ్ హౌస్లో జరిగిన బర్త్డే పార్టీలో తన స్నేహితులతో పాల్గొన్న యువకుడు, స్విమ్మింగ్ పూల్లో అనుమానాస్పద స్థితిలో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం మృతదేహాన్ని గమనించిన వాచ్ మెన్ స్నేహితులకు సమాచారం ఇచచాడు. పోలీసులు యువకుడి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అధికారులు సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మృతుడు హైదరాబాద్ మజీద్ బండకు చెందిన యాక్సిస్ బ్యాంక్ సెకూరిటీ గార్డ్ సాయి(28)గా గుర్తించారు.

## సాగు నీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వహించారు. ఇటీవల విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా నిర్దేశిత గడువుకు ప్రాజెక్టులు పూర్తి కావాలని సీఎం దిశానిర్దేశం చేసారు. వాటర్ మేనేజ్మెంట్ లో సాగునీటి సంఘాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు..

## భార్యపై హత్యాయత్నం కేసులో భర్త అరెస్ట్

కృష్ణాజిల్లా ఉయ్యూరులో భార్యపై రాయితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన భర్తను ఉయ్యూరు పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఉయ్యూరుకు చెందిన బొర్రా పుష్ప (35), బొర్రా సాంబయ్య (36) దంపతులు. వీరికి సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరికీ ఇది రెండో వివాహం కాగా, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా వీరు విడిగా నివాసం ఉంటున్నారు.గతంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడు సాంబయ్యపై కేసు నమోదు కాగా, ఆ కేసు ప్రస్తుతం కోర్టులో విచారణలో ఉంది.ఈ నేపథ్యంలో భార్యపై అనుమానం పెంచుకున్న సాంబయ్య, ఈ నెల 17వ తేదీ తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో ఉయ్యూరు కాటూరు రోడ్డులోని అమరావతి గ్రాండ్ హోటల్ ఎదురుగా పుష్పను అడ్డగించి, రాయితో ముఖం, తలపై దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది.సమాచారం అందుకున్న ఉయ్యూరు పట్టణ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని బాధితురాలిని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతూ కోలుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో నిందితుడు బొర్రా సాంబయ్యను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ టి.వి.వి. రామారావు మాట్లాడుతూ.. ఘటన సమయంలో నిందితుడి చేతిలో ప్రమాదకరమైన ఆయుధం లేకపోయినా, అక్కడ ఉన్నవారు బాధితురాలిని రక్షించేందుకు ముందుకు రాకుండా వీడియోలు, ఫోటోలు తీయడం బాధాకరమన్నారు. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ప్రజలు వెంటనే స్పందించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు బాధితులను రక్షించే ప్రయత్నం చేయాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరిలో మానవత్వం, బాధ్యతాయుత వైఖరి ఉండాలని కోరారు.

## టీటీడీ ఉద్యోగులు, కార్మికులు సమస్యలు పరిష్కారించాలి.

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ టిటిడి పరిపాలన భవనం ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా.

టీటీడీలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు సమస్యలను పరిష్కరించడంలో టిటిడి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. సోమవారం టిటిడి పరిపాలన భవనం మీదట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిటిడి పారిశుద్ధ్య కార్మికులతో కలసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. టీటీడీ ధార్మిక సంస్థలో వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని, వారి సమస్యలు తీర్చడంలో ఉన్నతాధికారులు కాలయాపన చేస్తున్నారు. 12వ పీఆర్సీ, 4 పెండింగ్ డిఏలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని, ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పీఆర్సీ ప్రకటించకపోవడం దారుణమన్నారు. బోనస్, పెండింగ్ డిఏలు వెంటనే ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం, ఉద్యోగస్తుల బోనస్, 4 ఆంలు ఆపిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగులు, కార్మికులు సమస్యలను చాలా ఆషామాషీగా తీసుకుంటున్నారని, హెలికాప్టర్లో ఆకాశంలో తిరుగుతూ, ప్రజాసేవలో నిత్యం పనిచేస్తున్న ఉద్యోగ, కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.30 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయలు చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రులుగా చంద్రబాబు, జగన్ ఇద్దరూ ఉద్యోగస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. ఎరువుల ధరలు బాగా పెరిగిపోయింది. వ్యవసాయం చేయడానికి రైతులకు ధైర్యం చాలడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రాబోవు రోజుల్లో 125 రూపాయలు పలికే అవకాశం ఉందన్నారు. గ్యాస్ ధర పెరిగింది. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశమంత ఎత్తుకు పెరిగింది. ఈ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి బాగా బలహీనమైపోయింది. కాంగ్రెస్ పార్టీ, మన్మోహన్ సింగ్ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను గత పదేళ్ల కాలంలో బిజెపి, కూటమి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు.

ప్రజలను విదేశాలకు వెళ్లొద్దని, బంగారం కొనద్దని ప్రజలకు పిలుపునిచ్చిన ప్రధాని మోడీ గారు, తాను మాత్రం విదేశాలకు వెళ్లారని పేర్కొన్నారు. తిరుపతిలో రాజధాని కట్టమంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రావతిని కట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ప్రతి రోజూ ఒక ప్రాజెక్టుకు పునాదిరాయి వేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ ముఖ్యమంత్రి కాలం గడుపుతున్నారని విమర్శించారు. చంద్రబాబు వేసిన పునాది రాళ్లు అనాధ రాళ్లుగా మిగిలిపోవడం ఖాయమన్నారు.

టీటీడీ ధార్మిక సంస్థలు అధర్మాలు జరుగుతున్నాయన్నారు. టీటీడీ పారిశుద్ధ్య కార్మికులతో మల, మూత్రాలను కడిగించుకుంటున్నారని, వారికి రూ. పదివేల రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. నెలకు రూ 30 వేల రూపాయలు వేతనం, రిస్క్ అలవెన్స్ రూ. పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు.

టీటీడీలో మహిళా పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులు ఎక్కువైందన్నారు.

హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు జాగ్రత్తగా ఉండాలి చింతామోహన్ హెచ్చరించారు. ధర్నా అనంతరం టిటిడి పరిపాలన భవనంలో వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ యాదవ్, రావణ్, దాసరి చిరంజీవి, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, సమీఉల్లా తదితరులు పాల్గొన్నారు

## పిల్లల్ని కనడానికి వేలంపాట పెడతారా..?

గుంటూరు పిల్లల్ని కనడానికి వేలంపాట పెడతారా అని మాజీ మంత్రి అంబటి రాంబాబు సీఎం చంద్రబాబును నిలదీసారు. సోమవారం అయన మీడియాతో మాట్ఆలాడుతూ చంద్రబాబు, వాళ్ల అబ్బాయి లోకేష్ మాత్రం ఒక్కడినే కంటారు. ప్రజలకు మాత్రం రూ.30 వేలు, రూ.40 వేలు అని వేలంపాట పెడతారా అని నిలదీసారు. పిల్లల్ని కనమని చెప్పే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు. ఇక లోకేష్ .. లోకేష్ కాదు.. " లవ్ క్యాష్ ' లోకేష్ క్యాష్ను లవ్ చేస్తాడు.. అందుకే మంచిపేరు పెట్టారని అన్నారు.

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కె.ఎల్.రావ్

### పట్టిసీమ 5ఏళ్ళలోనే 50వేల కోట్ల సంపద సృష్టించింది.

### కె.ఎల్. రావ్ వర్ధంతి వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు.



భారతదేశ చరిత్రను మార్చిన హీరాకుడ్, భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్. రావు అని కొనియాడారు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సోమవారం అమరావతి సచివాలయంలో పద్మభూషణ్ డాక్టర్. కె.ఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్. కె.ఎల్ రావు సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయం అని అన్నారు.ఈ రోజు అందరం మాట్లాడుకుంటున్న నదుల అనుసంధానం గురించి, దేశంలో మొదటి సారిగా ప్రతిపాదించిన వ్యక్తి కె.ఎల్.రావు అని అన్నారు. అందుకే ఆయన మనకు ఒక స్ఫూర్తి అని మంత్రి నిమ్మల తెలిపారు.

దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, గంగా, మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంటి నదుల అనుసంధానంతోనే సాధ్యమౌతుందని ప్రగాఢంగా నమ్మిని వ్యక్తి కె.ఎల్ రావు అని అన్నారు.

కె.ఎల్ రావు స్ఫూర్తిని నాడు వాజ్పేయ్, నేడు ప్రధాని మోధీ అందిపుచ్చుకున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టి సీమ నిర్మాణం ద్వారా గోదావరి నుండి కృష్ణాకు గోదావరి జలాలను తరలించి నదుల అనుసంధాన కార్యక్రమానికి భీజం వేశారని తెలిపారు. నాడు 1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, 5ఏళ్ళలోనే 50వేల కోట్ల ఆదాయం సృష్టించిందని స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా కె.ఎల్ రావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సుభిక్షం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్సీలు నరసింహమూర్తి, వరప్రసాద్, సిఈలు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాయికోడ్ (మం) పిపడ్ పల్లి పరిధిలోని రామోజీపల్లిలో విషాదం



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :గ్రామ సమీపంలో ఉన్న నల్లవాగులో ముగ్గురు పిల్లలు ఈతకు వెళ్లి గల్లంతు,సంఘటన స్థలానికి చేరుకున్న రాయికోడ్ పోలీసులు గల్లంతైన బస్వరాజ్ 5వ క్లాస్ (10)సం!!, మని 6వ క్లాస్ (12) సం!!, నిరంజన్ 7వ క్లాస్ (12) సం!! ల చిన్నారుల కోసం గాలింపు చర్యలు. నల్లవాగు లో ఒక బాలుడి మృతదేహం మొదటగా లభించగా మరో ఇద్దరు చిన్నారుల మృతదేహాల కోసం గంట పాటు గలించగా దొరికిన ఇద్దరిమృతదేహాలు ,చిన్నారుల మృతదేహాలను జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు.

# మర్పల్లి అందమైన గృహానికి నాణ్యమైన కలర్స్ అందిస్తున్న ఏషియన్ పెయింట్స్ కంపినీ



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 18 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం అందమైన గృహానికి నాణ్యమైన కలర్ఫుల్ పెయింటింగ్స్ అందుబాటులో అందిస్తున్న ఏషియన్ పెయింట్స్ వారి కలర్స్ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న రాయల్ హార్డ్వేర్ పోపరేటర్ మహమ్మద్ గౌసో దిన్ తెలిపారు గృహ నిర్మాణము ఎంత ఇష్టపడి గృహాన్ని నిర్మించుకుంటామో అలాగేగృహాన్ని కూడాఅలంకరించే విషయంలో కూడా అందమైన కలర్స్ తో గృహాన్ని అలంకరించుకొని నలుగురు నచ్చేలా మనం మెచ్చేలా గృహాన్ని అలంకరించుకో వాల ని తెలిపారు

# హెచ్ఎంటీ కాలనీలో డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:హెచ్ఎంటీ కాలనీలో డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాచారం పోలీస్ సీఐ ధనుంజయ్ గౌడ్ సహకారంతో, ఎస్ఎస్ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, కార్యదర్శి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సమాజానికి ప్రమాదకరమని సీఐ ధనుంజయ్ గౌడ్ తెలిపారు. యువత మంచి భవిష్యత్తు కోసం క్రీడలు, విద్య మరియు సేవా కార్యక్రమాల వైపు ముందుకు సాగాలని సూచించారు.

అదేవిధంగా ప్రతి ఇంట్లో పనిచేసే పనిమనుషులు, కేర్ టేకర్స్ మరియు అద్దెదారుల పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పిల్లలు మరియు యువత ఎవరితో తిరుగుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజల్లో డ్రగ్స్పై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## చిన్నరుల మృతి పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహా సంతాపం. ఈతకు వెళ్లిన చిన్నారులు మృతి చెందటం బాధాకరం. ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు.



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :రాయికోడ్( మం )పిపడ్ పల్లి, పరిధిలోని రామోజీపల్లిలో, ఈతకువెళ్లిముగ్గురుచిన్నారులు,దురదృష్టవశాత్తు,వాగులో ఉన్న లోతైన నీటి గుంటలో పడి, మృతిచెందిన విషాదం పై,రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు. చిన్నారుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,బాధిత కుటుంబాలకు,తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహ,

# చెర్లపల్లి -- తిరుచానూర్ నూతన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:చెర్లపల్లి – తిరుచానూర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, వారితో పాటు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చెర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సరికొత్త ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. చెర్లపల్లి నుండి తిరుచానూర్ వరకు నడవనున్న నూతన ఎక్స్‌ప్రెస్ రైలును గౌరవ కేంద్రమంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఈరోజు గ్రీన్ జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రయాణికులకు, ముఖ్యంగా తిరుమల వేంకటేశ్వర స్వామి భక్తులకు ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి శ్రీ తాడూరి శ్రీనివాస్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజన శాఖ ఆధ్వర్యంలో క్రీడా చైతన్య ర్యాలీ




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్ ) ప్రోగ్రామ్స్ నిర్వహించబడుతుంది. ఈ వారము ( 18 మే నుండి 23 మే 2026 వరకు ) యువజన మరియు క్రీడల శాఖ అలాగే పర్యాటకం శాఖ వారం కూడా నిర్వహించడం జరుగుతుంది అని ,ఇంచార్జ్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఑ జిల్లా పర్యాటకం అధికారి శ్రీమతి ఐ విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి రోజు యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2 కే మారథాన్ జడ్పీహెచ్ఎస్ నాగోల్ స్కూల్ నుండి నాగోల్ చౌరస్తా వరకు నిర్వహించడమైనది. అలాగే మార్తంలో పాల్గొన్న వారు ఆజాద్ యువసేన అసోసియేషన్ కూలర్ చంద్రశేఖర్ ఆజాద్, ఉప్పల్ ఎంఈఓ రామారావు, ఎస్జీఎఫ్ సెక్రటరీ కిష్టయ్య, జిహెచ్ఎం మాసాయిపేట్ మల్లికార్జున్, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాగోల్ స్కూల్, పిటి పిడి లో, సిబ్బంది మరియు స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశానికి ఏర్పాట్లు



సిద్దిపేట ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం నిర్వహనకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఏర్పాట్లపై ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం పెంచేందుకు ఉద్దేశించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఇప్పటికే గ్రామ మండల మరియు నియోజకవర్గ స్థాయి సమావేశాలను పూర్తి చేయడం జరిగిందని ఈనెల 22న జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించాలని ఈ సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు తదితర ఏర్పాటు చేయాలని సమావేశం ప్రాంగణంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల సంబంధించి స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రజలకు వివరించేందుకు శాఖల వారీగా ఇందిరమ్మ ఇండ్లు,మాహాలక్ష్మి,గృహ జ్యోతి,రైతు బీమా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్న రకం వడ్లకు ప్రోత్సాహకం,ఆసరా పింఛన్లు తదితర పథకాల వివరాలను సిద్ధం చేయాలని, లబ్ధిదారులతో మాట్లాడించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ఔషధాల విక్రయాలకు వ్యతిరేకంగా ఒక్క రోజు మెడికల్ షాపులు బంద్

హైదరాబాద్ ఆన్లైన్ లో విచ్చలవిడిగా జరుగుతున్న మెడిసిన్ విక్రయాలకు నిరసనగా... ఈ నెల 20న ఒక్కరోజు బంద్ తలపెట్టినట్లు... హైదరాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తెలిపింది. ప్రిస్క్రిప్షన్ లేకుండా డిస్కౌంట్ ల పేరుతో కొన్ని కార్పొరేట్ కంపెనీలు... ప్రజా ఆరోగ్యాలతో చెలగాటం అడుతున్నాయని.. అసోసియేషన్ అధ్యక్షుడు ఆరుగొండ శ్రీధర్ గుప్త, గౌరవ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి లు ఆందోళ వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నార్కోటిక్ డ్రగ్స్ ఆన్లైన్ లో విక్రయాలు జరగడం వల్ల యువత మత్తుకు బానిస అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం కృషి చేస్తుంటే... ఆన్లైన్ లో హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ లభ్యమవుతున్నాయన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం తాము ఒక్కరోజు బంద్ లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు... 12 లక్షలకు పైగా మెడికల్ షాపు నిర్వాహకులు ఈ బంద్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. బంద్ తోనైనా కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే... నిరవధిక బంద్ కు వెళ్తామని హెచ్చరించారు. బంద్ రోజు ఎమర్జెన్సీ మెడిసిన్ అవసరం ఉన్నవాళ్లు 7569359595 నెంబర్ కు సంప్రదిస్తే... వారికి మెడిసిన్ అందజేస్తామని తెలిపారు.

# మే 20న దేశవ్యాప్త మందుల దుకాణాల బంద్‌ను జయప్రదం చేయండి:

## కూకట్‌పల్లి మెడికల్ షాప్స్ అసోసియేషన్ పిలుపు



**మే 18 2026 కూకట్‌పల్లి (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా, ఫార్మసీ రంగాన్ని మరియు లక్షలాది మంది స్థానిక కెమిస్టుల జీవనోపాధిని కాపాడుకోవడానికి ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ (AIOCD) మరియు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ (TCCD) పిలుపునిచ్చిన మే 20 (బుధవారం) నాటి దేశవ్యాప్త మందుల దుకాణాల బంద్‌కు కూకట్‌పల్లి మెడికల్ షాప్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తోంది. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మందుల దుకాణాలను మే 20వ తేదీ అర్ధరాత్రి నుండి మరుసటి రోజు అర్ధరాత్రి వరకు (24 గంటల పాటు) పూర్తిగా మూసివేసి నిరసన తెలపాలని అసోసియేషన్ నిర్ణయించింది.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ ఆన్‌లైన్ ఫార్మసీల (ఇ-ఫార్మసీలు) విక్రయాలను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో స్థానిక మెడికల్ షాపుల ఉనికిని దెబ్బతీస్తున్నాయని, ఇదిలాగే కొనసాగితే లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలు జరగడం, నకిలీ మరియు నాసిరకం మందులు మార్కెట్లోకి వచ్చే ప్రమాదం ఉండడం, యాంటీబయాటిక్స్ మరియు మత్తు కలిగించే మందుల దుర్వినియోగం పెరగడం వల్ల ప్రజల ఆరోగ్య భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని అసోసియేషన్ హెచ్చరించింది. మందులు అనేవి సాధారణ వస్తువులు కావు, అవి రోగుల ప్రాణాలతో ముడిపడి ఉన్నాయని, స్థానిక కెమిస్టులు మాత్రమే రోగులకు ముఖాముఖి సరైన సలహాలు అందిస్తూ, మందులను సరైన ఉష్ణోగ్రతలో భద్రపరుస్తారని గుర్తు చేశారు. ఈ బంద్ కారణంగా ప్రజలకు, రోగులకు కలిగే ఇబ్బందులకు మేము ఎంతగానో చింతిస్తున్నాము. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజలందరూ తమకు కావలసిన అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసి ఉంచుకోవాలని కూకట్‌పల్లి మెడికల్ షాప్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ప్రజా ఆరోగ్యాన్ని, స్థానిక వ్యాపారుల జీవనోపాధిని కాపాడేందుకు ప్రజలు, ఫార్మసీ రంగానికి చెందిన మిత్రులు అందరూ సహకరించి ఈ బంద్‌ను జయప్రదం చేయవలసిందిగా కూకట్‌పల్లి మెడికల్ షాప్స్ అసోసియేషన్ కోరింది.

# మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ ఎన్నిక




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 18** ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి నందు జరిగిన సమావేశానికి ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య పాల్గొని మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న సానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు చాలీచాలని జీవితంతో ఎన్నో ఇబ్బందులు పడుతూ ఆవేదన పడుతున్న కనికరం చూపని రాష్ట్ర ప్రభుత్వాలు గత ప్రభుత్వం మా కార్మికుల పొట్ట కొట్టి పైశాచిక ఆనందం పొందారు. ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న నాయకులు కూడా అదే తీరు వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ ఆస్పటల్ నందు అతి కీలకంగా వ్యవహరిస్తున్న మా యొక్క విభాగాలకు సంబంధించి పని విధానంలో వెట్టి చాకిరి చేపిస్తూ వేతనంలో విషయంలో మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారు బెడ్ సైడు కార్మికుల విధానాన్ని కాంట్రాక్టర్లకు లబ్ధి చేరే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అని రాష్ట్ర అధ్యక్షులు గురి సైదయ్య ఆవేదన వ్యక్తపరిచినారు.

మా కార్మికుల ఇబ్బందులు పడుతున్న కనికరం చూపని ప్రభుత్వం మీద నిరసనగా కనీస వేతనం నెలకి 26000 ఇవ్వాలి అని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మా కార్మికులు 17,800 మంది పైచిలుకు సభ్యులందరినీ కూడా IFMIS ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లో విలీనం చేయాలి అని ఉద్యోగ భద్రత కల్పించాలని బెడ్ సైడు కాంట్రాక్టు విధాన రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తారీకు హైదరాబాద్ డీఎంఈ & టి వి వి పి కమిషనర్ ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహిస్తున్నాము అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్ తెలియపరిచారు తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాలలో నందు ప్రభుత్వ ఆస్పటల్ లో పనిచేస్తున్న మా సానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మిక అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరూ కూడా ఈ యొక్క మహా ధర్నాలో పాల్గొని మన హక్కులు సాధనలో విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు
మాతంగి అనిల్ కుమార్ కోరినారు.

ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల అందరి సమక్షంలో నూతన కమిటీ
గౌరవ అధ్యక్షులుగా ::: చిన్న బోస్కా నరేష్
గౌరవ సలహాదారులు ::: ఈసం రాములు , ఎ. సుధాకర్
కమిటీ అధ్యక్షులు :: రంజిత్ కుమార్
కమిటీ ప్రధాన కార్యదర్శి ::: కుమ్మరి రమేష్
కమిటీ ఉపాధ్యక్షులు ::: చందు , G. రాములు
కమిటీ సహాయ కార్యదర్శిలు ::: జీ. కళ్యాణ్ , జ్యోతి
కమిటీ కోశాధికారి ::: ఎ. లక్ష్మణ్ , రజిత
కమిటీ సభ్యులుగా ::::: రాజేశ్వరి , భాగ్యమ్మ , కరుణ , యాకోబి , సంపత్ , రాధా
తదితరులను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
చిన్న బోస్కా నరేష్
రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్
మరియు హాస్పటల్ నందు పనిచేస్తున్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 18**సోమవారం తాడ్వాయి మండలం మేదారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ
తల్లులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ కు గిరిజన సంస్కృతి సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక తో పర్యాటక రంగానికి సరికొత్త కళ.

**జిల్లాలో పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా విభిన్న కార్యక్రమాలు.**
**హెరిటేజ్ వాక్, పర్యాటక క్లబ్ పోస్టర్స్ ను ఆవిష్కరణ.**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

ములుగు జిల్లా. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో పర్యాటక శాఖకు సంబంధించిన బ్రోచర్, పోస్టర్ల ను ఆవిష్కరించారు.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ సంపదను, పర్యాటక శోభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తేదీ.20-05-2026 బుధవారం ములుగు మండలంలోని జాకారం శివాలయం వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీకి ఆదేశిస్తూ పలు సూచలనలు చేశారు. తేదీ.21-05-2026 గురువారం యూట్యూబర్స్ సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్స్ ప్రత్యేకంగా సమావేశంఏర్పాటు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారినీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ, జిల్లా స్పోర్ట్స్ అధికారి, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ కేసు కొత్త సెక్షన్‌ను జోడించిన పోలీసులు

హైదరాబాద్ బండి భగీరథ్ కేసులో పోలీసులు కొత్తగా మరో సెక్షన్‌ను జోడించారు బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఆరోపణల నేపథ్యంలో బిఎన్ఎస్ 64(2)(ఎం) సెక్షన్‌ను కేసులో చేర్చారు.ఈ సెక్షన్ రుజువైతే కనీసం 10 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే బండి భగీరథ్‌పై బిఎన్ఎస్ 64(2)(ఎం),బిఎన్ఎస్ 74, బిఎన్ఎస్ 75 సెక్షన్లు, ఖూఅూూ సెక్షన్ 5(1) తీ/లి 6 సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసులు ఈ కొత్త సెక్షన్‌ను జోడించారు.బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న బండి భగీరథ్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సిట్ ఏర్పాటు చేశారు. విచారణలో భాగంగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ గైర్హాజరయ్యారు. హైకోర్టులో మధ్యంతర బెయిల్ కోసం భగీరథ్ పిటిషన్ వేయగా, అక్కడ కూడా అతడికి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో,భగీరథ్ పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. భగీరథ్‌ను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో చెర్లపల్లి జైలుకు పోలీసులు తరలించారు

# ఎస్ఐహెచ్ఎంకు పూర్వ వైభవం తీసుకువస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**జహీరాబాద్‌లో ఘనంగా పర్యాటక వారోత్సవాలు**
**బేకరీ కోర్సులు, నిథమ్ లో బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రారంభం**
**పేద విద్యార్థులకు స్టైఫండ్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి**

**జహీరాబాద్, మే 18 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేయనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు నిథమ్ (NITHM) విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్లను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**గ్రామీణ యువతకు స్వయం ఉపాధే ధ్యేయం**

అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎంను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.




సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను అందుకోవడానికి పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సులను కరిక్యులమ్‌లో చేర్చాలని నిథమ్ డైరెక్టర్ వెంకటరమణను మంత్రి ఆదేశించారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పర్యాటక శాఖ
స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, మాజీమంత్రి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ లు,తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాత్రి వేళలో ముళ్లకట్ట వద్ద గోదావరి నుంచి అక్రమ ఇసుక తరలింపు సమాచారంతో రోడ్డుపై ట్రెంచ్ ఏర్పాటుచేసిన రెవెన్యూ అధికారులు




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 18** ముళ్లకట్ట గ్రామ పరిధిలోని గోదావరి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు ఏటూరు నాగారం తహశీల్దార్, జగదీష్ గారి ఆదేశాల మేరకు...నదిలోకి దిగు మార్గంలో ట్రాక్టర్లు ఇతర ఇసుక రవాణా వాహనాలు గోదావరి నదిలోకి వెళ్లకుండా ఇసుక అక్రమ రవాణాలో అడ్డుకట్ట వేయుటకు ట్రెంచ్ ఏర్పాటు చేయడం జరిగినది ..

.ఇట్టి ట్రెంచ్ ను తొలగించి అక్రమ ఇసుక రవాణా చేయుటకు ఎవరైనా ప్రయత్నించిన యెడల వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని తహశీల్దార్, జగదీష్ కుమార్ హెచ్చరించారు...ఇట్టి ట్రెంచ్ ఏర్పాటులో ఆర్ ఐ సిహెచ్. కిరణ్ కుమార్ మండల గిర్దవార్, టి. వెంకట నర్సమ్మ జిపిఓ ముళ్లకట్ట పాల్గొన్నారు...

# కరాటే పోటీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన. విశాల్ సాయి కి ఘన సన్మానం

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి**



**మే 18–** జిల్లా విద్యా విజయోత్సవంలో రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా పురస్కారం..

– హీరో సంజోష్ ఫౌండేషన్ తరపున రూ. 5 వేల నగదు పురస్కారం అందజేత

ఏటూరునాగారం, మే 18: ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కరాటే జాతీయ క్రీడాకారుడు, ప్రతిభావంతుడైన విద్యార్థి వసంత విశాల్ సాయి రెండు ప్రతిష్టాత్మక వేదికలపై ఘన సన్మానాలు అందుకొని ఏజెన్సీ ప్రాంత కీర్తిని చాటారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమంతో పాటు మండల కేంద్రంలో జరిగిన హీరో సంజోష్ ఫౌండేషన్ వేడుకల్లో ఆయనకు లభించిన గౌరవం స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది.

కలెక్టరేట్‌లో మంత్రి సీతక్క చేతుల మీదుగా....

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు, పాఠశాల విద్యాశాఖ తరఫున ఒక్కొక్కరికి రూ. 10,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.




పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రథమ స్థానాల్లో నిలిచిన వారికి ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటూరునాగారానికి చెందిన కరాటే విద్యార్థి వసంత విశాల్ సాయి కనబరిచిన అద్భుత ప్రతిభను గుర్తించిన మంత్రి సీతక్క. ఆయనకు ప్రత్యేకంగా శాలువా కప్పి సత్కరించి, ప్రశంసా పత్రంతో పాటు ప్రైజ్ మనీని అందజేసి అభినందించారు.

జడ్పీహెచ్ఎస్‌లో హీరో సంజోష్, సంపూర్ణేష్ బాబుల సందడి..

మరోవైపు సోమవారం ఏటూరునాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఆవరణలో హీరో సంజోష్, సంజోష్ ఫౌండేషన్ అధినేత సంజోష్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల అందజేత (స్కాలర్‌షిప్ డిస్ట్రిబ్యూషన్) కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ నటుడు, 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబు, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, హైకోర్టు అడ్వకేట్ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ వేదికపై కూడా కరాటే క్రీడాకారుడు వసంత విశాల్ సాయి ని అతిథులు ప్రత్యేకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. హీరో సంజోష్ తన ఫౌండేషన్ తరపున విశాల్ సాయికి రూ. 5,000 ప్రత్యేక ప్రైజ్ మనీని అందజేసి, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) ఏ. సిద్ధార్థ రెడ్డి, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ములుగు ఏఎంవో శ్యామ్‌సుందర్ రెడ్డి, ఏటూరునాగారం ఎంఈవో కొయ్యడ మల్లయ్య, దిశా లా ఫర్మ్ వ్యవస్థాపకులు పూజారి నాగేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా లో రెడ్‌క్రాస్ ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభం.

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 18 2026 ములుగు** తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్‌ను శనివారం జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో ప్రారంభించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 1 వ తేదీ నుండి మే , 31 వ తేదీ వరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

ఇండియన్ రెడ్ క్రాస్ స్పెషల్ మెంబర్షిప్ డ్రైవ్ కొరకు డేటా కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనము లో ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యత్వ వివరాల కొరకు కోశాధికారి, స్పెషల్ డ్రైవ్ ఇన్చార్జి శిరుప సతీష్ కుమార్ ను 9948427050 నెంబర్ లో లేదా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్ ను 9394774644 లో సంప్రదించగలరు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అల్లం రాజ్ కుమార్, బాసాని రామమూర్తి, మాడిశెట్టి దేవేందర్, ఎనగందుల శంకర్, గైని సతీష్ తదితరులు సభ్యత్వం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, పాలక మండలి సభ్యులు కొట్టె రాజి రెడ్డి, సభ్యులు ఏళ్ల మధుసూదన్, పిట్టల మధు, రెడ్ క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖరుల సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజు





**వేములవాడ( ప్రజాబలం ప్రతినిధి మే – 18)**

వేములవాడ పట్టణ దస్తావేజు లేఖరుల సంఘం నూతన అధ్యక్షుడిగా పంపరి నాగరాజును సోమవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. రైటర్స్ వృత్తికి గౌరవం పెరగడంతో పాటు, కార్యాలయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యుల ఐక్యతతో డాక్యుమెంట్ రైటర్స్ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పని చేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా సోమినేని మహేష్, నేరెళ్ల రమేష్ ,ప్రధాన కార్యదర్శిగా పలమారి అనిల్ యాదవ్,సంయుక్త కార్యదర్శిగా కొమ్మనపల్లి రాజశేఖర్ , క్యాషియర్ గా తోట క్రాంతి కుమార్, క్రీడల కార్యదర్శిగా గాజుల నరేష్, కార్యవర్గ సభ్యులు జోగం శరత్, అద్దంకి రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అడవి మంటలపై నిర్వహించిన మాక్ డ్రిల్ ను పరిశీలించిన. జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు.




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 18 తాడ్వాయి**ములుగు జిల్లా తాడ్వాయి డివిజన్ పరిధిలోని తాడ్వాయి టీ రేంజ్, లవ్వల సెక్షన్ దేవునిగుట్ట వెస్ట్ బీట్‌లో అడవి మంటల మాకు డ్రిల్ కార్యక్రమం

సోమవారం ములుగు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అడవి మంటల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి మాక్ డ్రిల్ తీరును పరిశీలించారు.

39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్ ఠాకూర్ మాక్ డ్రిల్ కు పరిశీలకుడిగా వ్యవహరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అడవి మంటలు సంభవించడానికి గల కారణాలు, వాటిని నివారించే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడవి మంటల వల్ల వన్యప్రాణులు, అటవీ సంపద, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ఎవరు కూడా ఎట్టి పరిస్థితుల్లో అడవికి నిప్పు అంటించరాదని ఉద్దేశపూర్వకంగా అటవీ ప్రాంతానికి హాని కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

విన్యాసంలో భాగంగా సిబ్బంది అడవి మంటలను సురక్షితంగా అదుపు చేసే విధానాలను అడవి ప్రత్యక్షంగా ప్రదర్శించారు. క్విక్ రెస్పాన్స్ టీం బ్లోయర్స్, రేకర్స్, బీటర్స్, ఫైర్ రేక్ వంటి అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని వివరించింది. మంటలు వ్యాపించకుండా కౌంటర్ ఫైర్ లైన్లను సృష్టించే విధానాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వివోఏ లకు సెల్ ఫోన్లు పంపిణీ

పిడుగురాళ్ల పట్టణంలోని మండల సమైక్య కార్యాలయం నందు సోమవారం ఉచిత ఆండ్రాయిడ్ 5జి మొబైల్ ఫోన్లను పిడుగురాళ్ల రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు మంగళవారం వివోఏ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరాపురం పి ఏ సి ఎస్ చైర్మన్ ఎడ్లపల్లి శివన్నారాయణ, జానపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాళ్ళ సాంబయ్య, మేకల రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి పిడుగురాళ్ల ఎ.ఎం.సి డైరెక్టర్ పాదర్థి రాజేశ్వరి, పిడుగురాళ్ల రూరల్ మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఈదర అనురాధ, ముప్పాళ్ళ రమేష్, ఆంజనేయులు, మండల సమైక్య జ్యోతి, ఇంచార్జ్ ఏపిఎం, పలువురు సీసీలు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివోఏలు, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి.

## విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతం.

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 18 2026** ప్రజలు, అధికారులు వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని, విపత్తుల నిర్వహణపై అందరికీ అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో సంభవించే పరిణామాలపై ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.



సోమవారం రాబోయే వర్షాకాలంలో వరద



పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ములుగు జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నమూనా కసరత్తును జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీస్, ఫైర్, సీఆర్పీఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయి.

ములుగు జిల్లాలో మొదటగా బండారుపల్లి గ్రామ శివారులోని రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తే వరద నీరు వివేకానంద కాలనీ లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి ప్రమాదకర స్థాయిలో చేరే అవకాశం ఉండటంతో, కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించే విధానం, సెర్చ్ అండ్ రెస్క్యూ చేసిన టీజీఎస్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బృందాల మాక్ ఎక్సర్సైజ్ స్థానిక గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఫ్లాష్ అండ్ రెస్క్యూ ఎక్సర్సైజ్‌లో భాగంగా బండారుపల్లి రాళ్లవాగులో వరదల్లో మునిగిపోతున్న వారిని రెస్క్యూ చేసే విధానం, మృతదేహాల రికవరీ, వాగు ఒడ్డుకు చిక్కుకుపోయిన వారిని కాపాడే విధానాన్ని టీజీఎస్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు సాహసోపేతంగా ప్రదర్శించాయి.

బండారుపల్లి గ్రామంలోని జ్యోతిరావు పూలే కాలనీలో వరద ప్రవాహంలో గ్రామం పూర్తిగా మునిగిపోయి, స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటి పైకప్పులపై చిక్కుకున్న వారిని రోప్ ద్వారా తరలించిన విధానం, వారి ధైర్యసాహసాలు స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి.

కృష్ణ కాలనీ, పాల్‌సాబ్‌పల్లి గ్రామాల్లో రెస్క్యూ ఆపరేషన్ మాక్ ఎక్సర్సైజ్, బాధితులను పునరావాస కేంద్రాలకు, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే విన్యాసాలను విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు అనుకోకుండా సంభవించే ప్రమాదాలని పేర్కొన్నారు. అతివృష్టి, క్లౌడ్ బస్ట్ వంటి అనుకోని సంఘటనల వల్ల సంభవించే వరదల సమయంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

వరదల సమయంలో చేపట్టవలసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల సిబ్బందికి సంసిద్ధత లభిస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో గతంలో జరిగిన ఘటనలను ఆధారంగా చేసుకుని, భవిష్యత్తులో అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మాక్ డ్రిల్ నిర్వహించిన తీరు అభినందనీయంగా ఉందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు.

పూర్తి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి చల్వాయి 5వ బెటాలియన్ డీఎస్పీ టీ.వి. ధర్మారావు, సీఆర్పీఎఫ్ కమాండెంట్ జాంగ్ షేర్ పరిశీలకులుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక వారోత్సవాలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:**తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్ ) ప్రోగ్రామ్స్ నిర్వహించబడుతుంది. ఈ వారము ( 18 మే నుండి 23 మే 2026 వరకు ) యువజన మరియు క్రీడల శాఖ అలాగే పర్యాటకం శాఖ వారం కూడా నిర్వహించడం జరుగుతుంది అని ఇంచార్జ్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఒ జిల్లా పర్యాటకం అధికారి శ్రీమతి ఐ విజయ కుమారి తెలిపారు.

సోమవారం పర్యాటకం శాఖ ఆధ్వర్యంలో పర్యాటకం పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు, ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేంద్ర, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎమ్మెల్యేలు మరియు జిల్లా కలెక్టర్ మను చౌదరి , అడిషనల్ కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు అందరూ పాల్గొని పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది

# దత్తగిరి సందర్శించిన సివిల్ కోర్ట్ జడ్జ్

## - అధికమాస పూజలకు హాజరు

## - ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు



**జహీరాబాద్ మే 18 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని జహీరాబాద్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కవితా దేవి సందర్శించారు. ఆశ్రమంలో నిర్వహిస్తున్న అధికమాస వేడుకల్లో పాల్గొన్నారు.

వారికి ఆలయ రాజగోపురం వద్ద వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని జ్యోతిర్లింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దైవ స్వరూపిణి అనసూయ మాత ఆనంద నిలయాన్ని అమ్మవారి కి పూజలు నిర్వహించారు. రుద్రయజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆమెను పూలమాలలు, శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

## మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 18:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్



**వేములవాడ ( ప్రజాబలం ప్రతినిధి మే - 18)** వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.లోకేష్ సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com